సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 ఏప్రిల్ 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల




## బిజెపి విస్తరణ లక్ష్యంగా వ్యూహరచన

# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)








Counseling Code : MHVR

**MAHAVEER**
**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**

Estd : 2001

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR

**MAHAVEER**
**Institute of Science & Technology Polytechnic** (2nd Shift)

Estd : 2009

(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

Polytechnic: DECE | DEEE | DCME | DME | DCE

Counseling Code : AARM

**AAR MAHAVEER**
**ENGINEERING COLLEGE**

Estd : 2010

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Courses Offered :

B.Tech: ECE | EEE | CSE | MECH.

**MAHAVEER DEGREE COLLEGE**
**For Arts, Commerce & Science**

Estd : 2014

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |


Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

**FOR NRI / MANAGEMENT SEATS**

Ph. : 040-6459 3899, 6459 6979, 65810046

Cell: 7093600300 | 7093600400 | 9849516669 | 9849944411
7032211640 | 7032211641 | 7032211643 | 9542001907

Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.





పేదల దుస్థితిని చూసి ఎవరి మనస్సు క్షోభిస్తుందో అతన్నే మహాత్ముడంటారు. –శ్రీ రామకృష్ణ పరమహంస

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:27 | సంచిక:11 | 25 ఏప్రిల్ 2017


ఈ సంచికలో...


- రాజ్యాంగ ధర్మాతిక్రమణకు దండన తప్పదు! ... 5
- ప్రాంతీయ పార్టీలకు చరమగీతం పాడాలి! ... 6
- మత రిజర్వేషన్లతో మరో పాకిస్థాన్ ... 7
- బిజెపి విస్తరణ లక్ష్యంగా వ్యూహరచన ... 9
- ప్రభుత్వాలు మార్చడం కాదు, సమాజంలో మార్పు మన లక్ష్యం ... 10
- 2019లో మోదీ విజయానికి దీక్ష బూనుదాం ... 12
- బీసీల కోసం బిజెపి చారిత్రాత్మక నిర్ణయం ... 14
- ఎన్డీఏతో భారత్‌లో సానుకూల మార్పు ... 15
- శాఖోపశాఖలు విస్తరించిన మహావృక్షం.. బిజెపి... 16
- అధికారం దిశగా అడుగులు ... 18
- అట్టడుగు వర్గాల అభివృద్ధే పరమార్థం ... 20
- కాలపరీక్షకు నిలచిన సిద్ధాంతం! ... 21
- గెలిస్తే సంబరం.. ఓడితే తిట్ల దండకం... ... 22
- పనితీరుతోనే ప్రజల మనసులు గెలుచుకుంటాం..! ... 24
- రాజుకొంటున్న మత రిజర్వేషన్ల రాజకీయం ... 26
- మత రిజర్వేషన్లపై భగ్గుమన్న బిజెపి ... 28
- ముందస్తు ఎన్నికల సన్నాహాలలో కేసీఆర్! ... 29
- అంబేద్కర్, దీన్‌దయాళ్‌ల మేళవింపే "న్యూ ఇండియా" ... 30
- దీన్‌దయాళ్ జీ సందేశం ప్రతి ఇంటికీ చేరాలి ... 32
- ఇండియా కాదు.. 'భారత్' విశ్వగురువు ... 34



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


# సంపాదకీయం



## రాజ్యాంగ ధర్మాతిక్రమణకు దండన తప్పదు!

తెలుగునాట జరుగుతున్న రాజ్యాంగ ధర్మాతిక్రమణం ప్రజాస్వామికవాదులకు కలవరం కలిగిస్తోంది. రిజర్వేషన్లపై చర్చించడానికి తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ ప్రత్యేక సమావేశాలను పురస్కరించుకుని ఈ ఏప్రిల్ 15, ఆదివారం నాడు ఏర్పాటైన బిఏసి సమావేశానికి వచ్చిన తెదేపా శాసన సభ్యుడు సండ్ర వీరయ్యను సచివాలయ సిబ్బంది అడ్డుకుని వెనక్కి పంపేశారు. ఈ సమావేశాల్లో పాల్గొనాలని ఎందుకు ఆహ్వానించారు, ఎందుకు అడ్డుకున్నారు? ఇది ప్రజాస్వామ్యమా నియంతల పాలనా?? అని శాసనసభ లాబీల సాక్షిగా మీడియా ఎదుట తెదేపా మండి పడింది, తెరాస ధోరణిని దుయ్యబట్టింది. సుమారు రెండు నెలల క్రితం నవ్యాంధ్ర ప్రదేశ్‌లో తాము కూడా ఇలానే ప్రవర్తించినట్లు తెదేపాకు గుర్తురాలేదేమో!

మొన్న ఫిబ్రవరి 11న ఆ రాష్ట్ర ప్రభుత్వం అక్కడ నిర్వహించిన మహిళా పార్లమెంటు సమావేశాల కోసం వెళ్ళిన తమ పార్టీ శాసన సభ్యురాలు రోజా పట్ల పోలీసు అధికారుల ప్రవర్తన ఇంత కన్నా దారుణమని వైయస్సార్ సిపి ఇప్పుడు గుర్తు చేస్తోంది. ఆ సమావేశాలకు రమ్మని అధికారికంగా ఆహ్వానం అందిన మీదటే ఆమె వెళ్ళారు. హైదరాబాదు నుండి వెళ్ళిన ఆమె గన్నవరం విమానాశ్రయంలో దిగగానే పోలీసు అధికారులు ఆమెను నిర్బంధంలోకి తీసుకుని, గుంటూరు అని, అటూ ఇటూ తిప్పి చివరకు హైదరాబాదులోని ఆమె నివాస గృహం వద్ద విడచి వెళ్ళారు. రమ్మని ఆహ్వానం ఎందుకు పంపినట్లు, ఇంత అవమానకరంగా అడ్డుకుని బలవంతంగా ఎందుకు తిప్పి పంపినట్లు? అని ఆమె పార్టీ, వారి పత్రికలు, ఛానళ్ళు గుప్పించిన ప్రశ్నలకు, కురిపించిన విమర్శలకు ప్రభుత్వం నుండి నేటికీ సమాధానం లేదు.

సభ నిర్వహణలోను, సభ్యుల పార్టీ ఫిరాయింపులపై సత్వర నిర్ణయం, తగిన చర్యలు గైకొనడంలోను రాజ్యాంగ ధర్మాన్ని పాటించడం లేదని స్పీకర్ల వ్యవహార శైలిపై రెండు రాష్ట్రాల్లోను విమర్శలు వెల్లువెత్తడం విషాదం. రాష్ట్రస్థాయిలోని అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థల్లో వ్యక్తమవుతున్న ఈ అపసవ్య ధోరణి అట్టడుగు స్థాయి గ్రామ పంచాయతీల్లో కూడా ప్రతిఫలిస్తోంది.

సాధారణ గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నిధులు అందడంలో అధికార పక్షానికి చెందని లబ్ధిదారుల పట్ల, అధికార పక్షానికి చెందని వారు సర్పంచులుగా ఎన్నికైన గ్రామాల్లో అయితే ఏకంగా ఆ గ్రామాల పట్ల అధికారులు వివక్ష చూపుతున్నారనే విమర్శలు తెలుగు రాష్ట్రాల్లో సర్వ సాధారణమైపోయాయి.

గ్రామ పంచాయతీ స్థాయిలో వివిధ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ప్రధాన పాత్ర వహించాల్సిన గ్రామసభలను అధికారుల అండతో అధికార పక్షీయులకు దోచిపెట్టడానికి తూ,తూ మంత్రంగా నిర్వహిస్తున్నారని వస్తున్న విమర్శలు అట్టడుగు స్థాయిలో జరుగుతున్న రాజ్యాంగ ధర్మాతిక్రమణను వెల్లడిస్తుంది.

కళ్ళెదుట జరుగుతున్న అన్యాయాన్ని పళ్ళ బిగువున భరిస్తూ బిజెపి నేతలు పాటిస్తూన్న మిత్ర ధర్మాన్ని నవ్యాంధ్ర ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణలో అధికార పక్ష అప్రజాస్వామిక విధానాలను బిజెపి శాసనసభా పక్షనేత కిషన్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూనే ఉన్నారు.

నిరసన తెలిపే హక్కును కూడా కుదించడానికి ఇందిరా పార్క్ నుండి ధర్నాచౌక్‌ను ఏకపక్షంగా హైదరాబాద్ నగర వెలుపలకు తరలించాలనే నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేయడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥కె.లక్ష్మన్ వ్యూహరచన చేస్తున్నారు.

మతరిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని పలుమార్లు కోర్టులు తిరస్కరించినా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రయత్నాలు రాజ్యాంగ ధర్మాతిక్రమణకు పరాకాష్ఠ. రాజ్యాంగ ధర్మాన్ని అతిక్రమించిన దోషులకు ప్రజాకోర్టులో దండన తప్పదు!

వర్తమానం



# ప్రాంతీయ పార్టీలకు చరమగీతం పాడాలి!

కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో ఆ పార్టీ కనుమరుగైందని, ఇక నుంచి కుటుంబ, ప్రాంతీయ పార్టీలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు... కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ. తెలంగాణలో బిజెపి పోరాటం కాంగ్రెస్‌తో కాదని, ప్రాంతీయ పార్టీ టీఆర్ఎస్‌తోనేనని స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాను తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ ఎగురవేశారు. బిజెపిని అణచివేయాలని ప్రాంతీయ పార్టీలు, కుహనా లౌకికవాదులు ప్రయత్నించినప్పటికీ 2014 సాధారణ ఎన్నికలు, ఉత్తర్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలు వారిని కోలుకోని దెబ్బతీశాయని దత్తాత్రేయ తెలిపారు. ఇప్పటికైనా కులం, మతం, భాష, ప్రాంతం పేరిట ప్రజలను రెచ్చగొట్టేతత్వాన్ని వీడాలని పార్టీలకు హితవు పలికారు. రాజ్యాంగ విరుద్ధమైన ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకునేందుకు బిజెపి శ్రేణులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జంట నగరాల్లో మజ్లిస్‌తో పోరాటం చేయాలని తెలిపారు. కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తే తెలంగాణలో బిజెపి విజయం ఖాయమని ధీమాగా చెప్పారు. 11 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంపై అన్ని వర్గాల ప్రజలకు నమ్మకం పెరుగుతోందని, యూపీ ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనమన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డుపై కూనీ చేస్తున్నారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు విమర్శించారు. ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని, ఈ నిరంకుశతత్వాన్ని అడ్డుకునే శక్తి కేవలం బిజెపికి మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేషగిరిరావు, ఇంద్రసేనారెడ్డి, బద్దం బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి

# అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యం

బిజెపి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 6న ప్రధాన మంత్రి మోదీ, బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా, ఇతర సీనియర్ నాయకులు బిజెపి కేంద్ర కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు శ్రద్ధాంజలి ఘటించారు. "తరతరాలుగా బిజెపి కార్యకర్తలు దేశసేవకు, పార్టీని బలోపేతం చేయడానికి పడ్డ శ్రమను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాం" అని ప్రధాని అన్నారు. కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తల పోరాటాలను గుర్తు చేస్తూ దేశాభివృద్ధికి, ముఖ్యంగా పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి కొనసాగిస్తామని మోదీ చెప్పారు.

దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన ప్రజలు బిజెపిపై విశ్వాసం వ్యక్తం చేయడం గర్వకారణం అని ఆయన అన్నారు. "అంత్యోదయతో పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి కొనసాగిస్తాం" అని అన్నారు. బిజెపి మీద విశ్వాసం ఉంచిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తిమంతంగా పని చేస్తామని స్పష్టం చేశారు.

1980లో ఏర్పడిన బిజెపి అనేక ఎగుడుదిగుడులను ఎదుర్కొంది. కాని 2014 ఎన్నికలలో మోదీ నాయకత్వంలో లోక్‌సభ ఎన్నికలలో



సంపూర్ణమైన మెజారిటీ సాధించింది. అంతే కాక మోదీ, అమిత్ షా నాయకత్వంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, జమ్ము-కశ్మీర్‌లో ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలిగింది. ప్రస్తుతం 16 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉంది.

–జనసందేశ్ ప్రతినిధి



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ

# మత రిజర్వేషన్లతో మరో పాకిస్థాన్

బాబాసాహెబ్ డాక్టర్ భీం రావు అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను ఏప్రిల్ 14న బిజెపి తెలంగాణ ఘనంగా నిర్వహించింది. వాడవాడలో బిజెపి శ్రేణులు బాబాసాహెబ్‌కు నివాళులు అర్పించాయి. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు ఎం.వెంకయ్య నాయుడు, బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, బిజెపి నాయకులు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను నెమరువేసుకున్నారు.



మత ప్రాతిపదిక రిజర్వేషన్లు మరో పాకిస్థాన్ ఏర్పాటుకు దోహదం చేస్తాయని. మరోసారి దేశవిభజన జరుగుతుందని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ, కమ్యూనికేషన్లు ప్రసారాల శాఖ మంత్రి వెంకయ్యనాయుడు ఆందోళన వ్యక్తంచేశారు. మతం, ఆర్థిక వెనుకబాటు ఆధారంగా ప్రత్యేకించి ఒక మతానికి రిజర్వేషన్లు కల్పించడం దేశ ఐక్యతకు ప్రమాదమన్నారు. అవి మతమార్పిళ్లకు దారితీస్తాయని, సమాజంలో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ తరహా రిజర్వేషన్లను అంబేద్కర్ ఆనాడే వ్యతిరేకించారన్నారు. ఏ రాష్ట్రంలో ముస్లిం రిజర్వేషన్లు ప్రతిపాదించినా వ్యతిరేకించటం బిజెపి జాతీయ విధానమన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అట్టడుగువర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలన్న అంబేద్కర్, బిజెపి సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఆశయాల కనుగుణంగానే అట్టడుగు ఉపకులాలకూ రిజర్వేషన్ల ఫలాలు అందాలని ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్నామన్నారు. వర్గీకరణ ఉద్యమం చేస్తున్న మందకృష్ణకు ఓట్ల కోసం మద్దతివ్వటం లేదని, బిజెపికి అలాంటి రాజకీయాలు తెలియవన్నారు. అంబేద్కర్ వారసత్వాన్ని మోదీ కొనిసాగిస్తున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే కేంద్రంలో పాలన సాగుతోందన్నారు. దేశంలో కాంగ్రెస్ నామ మాత్రపు పార్టీగా మిగిలిందని, కమ్యూనిస్టులు ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయారన్నారు. మత మార్పిళ్లు కులవివక్షకు పరిష్కారం కాదని వెంకయ్య చెప్పారు. వివక్ష లేకుంటే ముస్లిం, క్రైస్తవంలోకి మారినా రిజర్వేషన్లు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. సమాజంలోని అవలక్షణాలన్నింటినీ ఒక్క హిందూమతానికే ఆపాదించటం సరికాదన్నారు. సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ కుటుంబ పాలనే దేశం వెనుకబాటుకు కారణమని వెంకయ్య విమర్శించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, ఆయన బతికున్న రోజుల్లో ఎన్నోరకాలుగా వేధించిందన్నారు. నెహ్రూ విధానాలు నచ్చక 1951లోనే అంబేద్కర్ మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించింది. ఆయన చనిపోతే అంత్యక్రియలకు నెహ్రూ హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టేందుకు 50 ఏళ్లు పట్టిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదని, బిజెపి మద్దతున్న వీపీసింగ్ ప్రభుత్వమే అందజేసిందన్నారు. అంబేద్కర్‌తో అనుబంధమున్న 5 ప్రాంతాలను మోదీ ప్రభుత్వం చారిత్రక, దర్శనీయ స్థలాలుగా అభివృద్ధి చేస్తోందని తెలిపారు.



అంతకుముందు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి

# 2016-17లో 5,400 మెగావాట్ల పవన విద్యుత్తు

2016-17లో కేంద్ర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ లక్ష్యాన్ని అధిగమించి పవన విద్యుత్తు ఉత్పత్తి చేసింది. 4000 మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్దేశించుకోగా మొత్తం 5,400 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసి రికార్డు నెలకొల్పింది. అంతకుముందు ఏడాది కన్నా ఎక్కువగా గత సవత్సరం 3,423 మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తి చేసింది. దేశవ్యాప్తంగా 50,018 మెగావాట్ల తరగని ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తుంటే అందులో 55 శాతం పవన విద్యుత్తే. అమెరికా, చైనా తర్వాత ఎక్కువ ఉద్గారాలను వెదజల్లుతున్న దేశం భారత్. దీంతో మోదీ ప్రభుత్వం పర్యావరణ ఇంధనంపై దృష్టి సారించింది. తరగని ఇంధన వనరుల ఉత్పత్తి





సామర్థ్యం 3,15,426 మెగావాట్లు అయితే అందులో పవన విద్యుత్తు 16 శాతం ఉంది. 2016-17లో ఆంధ్రప్రదేశ్‌లో 2,190 మెగావాట్లు, గుజరాత్ లో 1,275 మెగావాట్లు, కర్నాటకలో 882 మెగావాట్లు పవన విద్యుత్తు ఉత్పత్తి అయింది. మధ్యప్రదేశ్‌లో 357, తమిళనాడులో 288, మహారాష్ట్రలో 262, తెలంగాణలో 118, కేరళలో 23 మెగావాట్ల పవన విద్యుత్తు ఉత్పత్తయింది. పవన విద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తూ మోదీ ప్రభుత్వం వేలం పద్ధతి, పునరుత్పాదన, సౌర-పవన విద్యుత్ విధానం, వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టడంతో పవన విద్యుత్‌లో అంచనాలను మించి పురోభివృద్ధి సాధించింది.

## ఆయుష్ వైద్య విధాన ప్రచారానికి 26 కేంద్రాలు




ఆయుష్ వైద్య విధానంపై సమాచారం అందజేయడానికి 24 దేశాలలో ఆయుష్ సమాచార కేంద్రాలు ఏర్పాటు చేశారు. మలేషియా, ట్రినిడాడ్-టొబాగో, మెక్సికో, క్యూబా, హంగరీ, రష్యా (రెండు కేంద్రాలు), ఇండొనేషియా (రెండు కేంద్రాలు), మారిషస్, స్లొవేనియా, స్వీడన్, చైనా, దుబాయ్, క్రొయేషియా, కిర్గిజిస్థాన్, ఫిన్లాండ్, అర్జెంటీనా, సెర్బియా, ఇజ్రాయిల్, తజికిస్థాన్, పెరు, టాంజానియా, స్విట్జర్లాండ్, వెనెజులా, లండన్‌లో ఈ కేంద్రాలు పని చేస్తున్నాయి.

భారత సాంస్కృతిక సంబంధాల మండలి అధీనంలో ఇతర దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, దౌత్య కార్యాలయాల నిర్వహణలో ఆయుష్ సమాచార కేంద్రాలు పని చేస్తున్నాయి. ఇవి ఆయుష్ వైద్య విధానం గురించి అవగాహన కలిగిస్తాయి. మార్చి 7న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ ఈ విషయం తెలియజేశారు. ఇందుకోసం విదేశీ ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, సంస్థలు మొదలైన వాటితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామన్నారు.

## ఉప ఎన్నికల్లో బిజెపి జయకేతనం



దేశంలో బిజెపి హవా కొనసాగుతోంది. తాజాగా ఎనిమిది రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కమలం వికసించింది. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, అసోం, మధ్యప్రదేశ్‌లలో బిజెపి జయకేతనం ఎగురవేసింది. ఢిల్లీలోని రాజౌరీ గార్డెన్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి 14,500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో ఇంతకుముందు భారీ మెజార్టీతో గెలిచిన ఆప్ ఇప్పుడు ఘోర పరాజయం పాలైంది. అసోంలోని ధిమాజీ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి రనోజ్ పెగు 9285 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మధ్యప్రదేశ్‌లోని బాంధవ్‌గఢ్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి శివనారాయణ్ సింగ్ విజయం సాధించారు. హిమాచల్ ప్రదేశ్ భోరంజ్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజెపినే విజయం వరించింది. ఇక పశ్చిమ బెంగాల్‌లోని కంతి దక్షిన్ నియోజకవర్గంలో బిజెపి ఓడిపోయినప్పటికీ... కమ్యూనిస్టులను మూడో స్థానంలోకి నెట్టి రెండో స్థానం సొంతం చేసుకుంది. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న బెంగాల్‌లో బిజెపి రెండో స్థానం దక్కించుకోవడం గొప్ప విషయం. పెద్దగా ప్రాబల్యం లేదనుకున్న ప్రాంతంలోనూ బిజెపి చొచ్చుకుపోతుందనడానికి ఈ ఫలితం నిదర్శనం.



నేను, నా దేశం - ఈ రెంటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్.అంబేద్కర్



ముఖచిత్ర కథనం

# బిజెపి విస్తరణ లక్ష్యంగా వ్యూహరచన

• భువన

"దేశ నలుమూలలా బిజెపి విస్తరించాలి.. మోదీ నేతృత్వంలో భారత్ విశ్వగురుగా అవతరించాలి.." ఇది ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఏప్రిల్ 15, 16న రెండు రోజుల పాటు సాగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు అందించిన సందేశం. ఈ సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, పార్టీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ సహా అతిరథ, మహారథులంతా పాల్గొన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి విజయం వెనుకున్న కార్యకర్తల కృషిని ప్రశంసిస్తూనే... రానున్న గుజరాత్, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేసి విజయం సాధించాలని ఈ సమావేశాల్లో పాల్గొన్న నాయకులు సందేశమిచ్చారు. ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలతో పాటు బిజెపి అధికారంలో లేని రాష్ట్రాల్లోనూ పార్టీ విస్తరణపై సమాలోచనలు జరిపారు. మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఒకటి, సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన తరగతులవారి కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడాన్ని అభినందిస్తూ మరొకటి, మొత్తం రెండు తీర్మానాలు ఆమోదం పొందాయి. జగన్నాథుడి సన్నిధిలో జరిగిన ఈ సమావేశాలు పార్టీలో నూతనోత్సాహాన్ని నింపాయి.







# ప్రభుత్వాలు మార్చడం కాదు, సమాజంలో మార్పు మన లక్ష్యం

## భువనేశ్వర్ కార్యవర్గ సదస్సులో ప్రధాని దిశానిర్దేశం

నవ భారత నిర్మాణమే లక్ష్యంగా బిజెపి, బిజెపి ప్రభుత్వాలు ముందుకు సాగాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 16న భువనేశ్వర్‌లో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశం చివరిరోజు మూడువేల మంది ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. నవ సామాజిక–ఆర్థిక పరివర్తనతో 2022 నాటికి నవ భారత నిర్మాణానికి బిజెపి, బిజెపి ప్రభుత్వాలు 'లాంగ్ జంప్' చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ, పార్టీ ప్రభుత్వాలు ప్రజా అనుకూల విధానాలు సుపరిపాలనను అజెండాగా స్వీకరించాలని నిర్దేశించారు.

"మన లక్ష్యం ప్రభుత్వాన్ని మార్చడం కారాదు. సమాజంలో మార్పు తేవడం మన లక్ష్యం కావాలి," అని మోదీ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. 2022 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా, సంతోషకరమైన, సౌభాగ్య దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అందుకు అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్నారు. "నవ భారత్‌ను నిర్మించేదిశగా, చరిత్రను తిరగరాసే దిశగా లాంగ్ జంప్ చేయాల్సిన సమయమిదే. మనం చాలా కృషి చేశాం. కానీ ఇది సరిపోదు. మన శక్తిని మేల్కొలపాలి. తీవ్రస్థాయిలో కృషి చేయాలి." అని చెప్పారు. జన ధన్, వన ధన్, జల ధన్ (మానవ వనరులు, అటవీ వనరులు, జల వనరులు) నవభారత్‌కు పునాది అని అన్నారు. ఈ మూడు వనరులతో భారతదేశం అన్ని రంగాల్లో శక్తిమంతమవుతుందని చెప్పారు. ప్రజల ఆర్థిక, సామాజిక ప్రమాణాలు పెంచేందుకు జన ధన్ ఉపకరిస్తుందన్నారు. 70 శాతం నదీ జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయడానికి జల ధన్ కార్యక్రమాన్ని, అటవీ, ఆదివాసీల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణకు వన ధన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.

పార్టీ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడాన్ని ప్రస్తావిస్తూ కొందరు నేతలు మైక్ ముందుంటే ఆ ఒరవడిలో కొట్టుకుపోతారని, మౌనంగా ఉండడం మంచిదని సూచించారు. మౌనం ఒక కళ అని చెప్పారు. ఓటమి కన్నా గెలుపును నిభాయించుకోవడం కష్టమని, ఓడినవారికి సలహా ఇవ్వడానికి చాలా మంది ఉంటారని, విజేతకు చెప్పేవారెవరూ ఉండరని ప్రధాని అన్నారు. "పార్టీ అన్ని చోట్లా గెలుస్తున్న నేపథ్యంలో ఉత్సాహం.. ఉన్మాదంగా మారకూడదు," అని స్పష్టం చేశారు. భారతంలోని ఏకలవ్యుడిని ప్రస్తావిస్తూ పార్టీ నేతలు, కార్యకర్తలు ఏకలవ్యుడిలా తమకు తామే గురువులుగా ఉండాలన్నారు.

అమిత్ షా నాయకత్వాన్ని మోదీ ప్రశంసించారు. ఉత్తర్‌ప్రదేశ్, ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆయన వ్యూహమే కారణమని పేర్కొన్నారు. బిజెపికి ఆయన చాణక్యుడని, దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. ఆయన సారథ్యంలో పార్టీ మరిన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారత్... పేద ప్రజలతో కూడిన ధనిక దేశమని చెప్పారు. ప్రస్తుత పరిస్థితికి గతంలో దార్శనికత లేని ప్రభుత్వాలు, అవినీతి కారణమని నిందించారు.

ప్రతి కుటుంబానికి ఆహారం, దుస్తులు, నివాసం అందే దిశగా ప్రభుత్వం ఉద్యమిస్తుందని, దీన్నో మిషన్ తరహాలో ముందుకు తీసుకెళతామని ప్రధాని అన్నారు. చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, దిగజారుడు రాజకీయాలతో వాటిని నిర్వీర్యం చేయరాదని మోదీ పేర్కొన్నారు.

### తలాక్ అన్యాయం

ముస్లిం మహిళలకు న్యాయం చేయాలని ప్రధాని మోదీ అన్నారు. మూడుసార్లు తలాక్ చెప్పే పద్ధతిని ప్రస్తావిస్తూ సామాజిక రుగ్మతలు ఉంటే సమాజం మేల్కొని, బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేయాలని చెప్పారు. ఈ అంశంపై ముస్లిం సమాజంలో ఘర్షణ ఉండరాదన్నారు. ముస్లిం సోదరీమణులకు మోదీ స్పష్టం చేశారు. ■



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. – స్వామి వివేకానంద




# మోదీ మనకు విలువైన ఆస్తి

భువనేశ్వర్‌లో జరిగిన రెండు రోజుల బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పార్టీ అధ్యక్షుడు అమిత్ షా శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అమిత్ షా ప్రారంభోపన్యాసం, ముగింపోపన్యాసంలోని ముఖ్యాంశాలు:

- దేశమంతటా పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు విజయం సాధించినప్పుడే పార్టీకి స్వర్ణయుగం వచ్చినట్టవుతుంది. తూర్పు, దక్షిణ భారతాల్లో విస్తరణపై దృష్టి పెట్టాం. గత ఏడాది అలహాబాద్‌లో జరిగిన సమావేశాల్లో అయిదు రాష్ట్రాల ఎన్నికలపై దృఢ సంకల్పం తీసుకొని విజయం సాధించాం. అదేవిధంగా ఇప్పుడు గుజరాత్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలపై నిర్ణయం తీసుకుందాం.
- నేను దేశమంతటా పర్యటించి పార్టీ శ్రేణులను కలుస్తాను. సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రులు కూడా పార్టీ కోసం సమయం కేటాయించాలి. బిజెపి, కాంగ్రెస్‌ను ఓడించగలదేమోగానీ బలమైన ప్రాంతీయ పార్టీలను కదిలించలేదన్న అభిప్రాయం ఉండేది, కానీ ఇటీవలి ఎన్నికలు ఇది తప్పని రుజువు చేశాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొత్తం 80 లోక్‌సభ స్థానాల్లోనూ 71 గెలిస్తే దానిని ఆకస్మిక పరిణామని కొందరు అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూస్తే అది ప్రజలిచ్చిన హృదయపూర్వక విజయమని తేలింది. ఇప్పటి వరకు సాధించిన విజయాలతో సంతృప్తి చెందకుండా దేశంలో ప్రతీ పోలింగ్‌బూత్‌లో కమలం వికసించేవరకు ప్రయత్నిద్దాం. ఇందుకు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేయాలి.
- మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పేదల అనుకూల పథకాలే విజయానికి కారణం. స్వాతంత్ర్యం తరువాత మోదీయే అత్యంత ప్రజాదరణ ఉన్న ప్రధాని. కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో బిజెపి, ఆరెస్సెస్ కార్యకర్తలపై హింసాత్మక సంఘటనలు, హత్యలు పెచ్చుమీరాయి. కమ్యూనిస్టులను శాంతియుతంగానే ఎదుర్కొని ఆ రాష్ట్రాల్లో కమలాన్ని వికసింపజేస్తాం. ఉత్తర్‌ప్రదేశ్‌లో సమాజ్‌వాదీని ఓడించినట్టే, ఒడిశాలో బిజూ జనతాదళ్‌ను ఓడిస్తాం. నవీన్ పట్నాయక్ అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఓటింగ్ యంత్రాలను తప్పుపడుతున్న విపక్షాలు ఢిల్లీ, పంజాబ్‌ల్లో బిజెపి ఓటమిపై ఏమి సమాధానం చెబుతాయి?
- ఎన్నికల్లో విజయాలు సాధించి, పార్టీని బలోపేతం చేసుకోవడమే కాదు.. దేశ రాజకీయాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమూ బిజెపి బాధ్యత. ఆ దిశగా కృషి చేస్తాం. అత్యంత ప్రజాదరణ ఉన్న ప్రధాని నరేంద్రమోదీ మార్గదర్శకత్వంలో దీనిని సాధిస్తాం. దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ మంచి పేరు తెచ్చుకున్న మోదీ మనకు విలువైన ఆస్తి.
- గత మూడేళ్లుగా మోదీ అహోరాత్రులూ కష్టపడి పనిచేస్తున్నారు. దేశంలో కనీసం 300 జిల్లా కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. పార్టీకి ప్రజామోదం అనేక రెట్లు పెరిగింది. కూటమిలో చేరేందుకు మరిన్ని పార్టీలు ఆసక్తి చూపిస్తున్నాయి.
- పార్టీ వ్యవస్థలోనూ, ప్రభుత్వంలోనూ మార్పులు తీసుకురావాలని బిజెపి కోరుకొంటోంది. తద్వారా ఇతర రాజకీయ పక్షాలూ ఇలాంటి విధానాలను అనుసరించాల్సి ఉంటుంది. అది దేశ రాజకీయ యవనికపై సానుకూల మార్పుల్ని తీసుకువచ్చేందుకు దోహదం చేస్తుంది. విశ్వగురుగా భారతదేశం మరోసారి అవతరించాలి.
- నిర్దిష్ట సిద్ధాంతం ఉన్న రాజకీయపార్టీ... ప్రజాకాంక్షలు నెరవేరుస్తూ దేశానికి సేవ చేయగలదు. ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తలు ప్రపంచానికి చాటిచెప్పాలి. ■





సంస్థాగతం

# 2019లో మోదీ విజయానికి దీక్ష బూనుదాం

**(భువనేశ్వర్‌లో ఏప్రిల్ 15, 16న రెండు రోజుల పాటు జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ప్రవేశపెట్టిన తీర్మానం)**

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని సత్వర, సుస్థిర ఆర్థికాభివృద్ధి పథంలో నడిపించింది. మన ప్రభుత్వం తీసుకున్న ప్రజానుకూల, దృఢమైన నిర్ణయాలు భారత్ స్వావలంబన సాధించడానికి, ఆత్మ విశ్వాసంతో సాగడానికి, పురోగామి దేశంగా నిలబడడానికి ఉపకరించాయి. సామాన్య ప్రజలలో రాజకీయ నాయకత్వంపై విశ్వాసం పెరిగింది. ఈ విధానాల వల్ల అంతర్జాతీయ వేదికల్లో భారత ప్రతిష్ఠ పెరిగింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందింది. మోదీ నాయకత్వంలోని మన ప్రభుత్వం అట్టడుగు వర్గాల ఆకాంక్షలను, ఆశలను తీర్చడానికి కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు, అనుసరించిన విధానాలు అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడ్డాయి. ప్రభుత్వం ప్రజానుకూల విధానాలు అనుసరించినందు వల్ల ప్రజలు కేంద్ర ప్రభుత్వంపై విశ్వాసం ప్రకటిస్తున్నారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల జరిగిన ఎన్నికలలో ప్రజలు బిజెపికి మద్దతు ఇచ్చారు. మన ప్రభుత్వం అందరి అభివృద్ధికి నిబద్ధమై ఉంది. లక్ష్యాలు సాధించడం కోసం ప్రాధాన్యాలను జాగ్రత్తగా నిర్ణయించుకుంటోంది. సమాజంలో అట్టడుగున ఉన్న వారికి ప్రయోజనం కలిగేలా వ్యవహరిస్తోంది. దేశ మంతటికీ మేలు కలిగించే వస్తు సేవల చట్టం (జీఎస్టీ) తీసుకురావడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసింది. దీంతో ఆర్థికాభివృద్ధి ఫలితాలు దేశమంతటికీ అందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కావడానికి బడ్జెట్‌లో క్రమశిక్షణ సాధించింది.

మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక రంగాలలో, ముఖ్యంగా కమ్యూనికేషన్లు, రక్షణ రంగాలలో అపూర్వమైన విజయం సాధించింది. ఈ రెండు రంగాలలో సాధించిన విజయాల వల్ల ప్రపంచంలో మన దేశం శక్తివంతంగా నిలుస్తోంది.

## అన్ని కోణాల్లోనూ ముందంజ

అన్ని కోణాల్లోనూ ప్రభుత్వం విజయం సాధిస్తోందనడానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనం. అయిదు రాష్ట్రాలలో ఇటీవల జరిగిన ఎన్నికలు మోదీ స్వాతంత్ర్యం తర్వాత అత్యంత ప్రభావవంతమైన నాయకుడని నిరూపించాయి. కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతజయంతిని పేదల సంక్షేమ సంవత్సరంగా నిర్వహిస్తోంది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ శాసనసభ ఎన్నికలలో, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా రాష్ట్రాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బిజెపి సాధించిన విజయాలు ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం. బిజెపి అధ్యక్షుడు అమిత్ షా రూపొందించిన వ్యూహాన్ని జాతీయ కార్యవర్గం అభినందిస్తోంది. కార్యకర్తలు కష్టపడి పని చేయడం వల్ల నాలిగింట మూడు వంతుల మెజారిటీ సాధించగలిగాం. ఎన్డీఏ భాగస్వాములతో కలిసి ఈ సారి 41 శాతం ఓటర్ల మద్దతు సంపాదించగలిగాం. మొత్తం 403 స్థానాల్లో 325 సీట్లు గెలుచుకోగలిగాం.

ఉత్తరప్రదేశ్‌లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థులు సమాజంలోని వివిధ వర్గాలకు, ప్రాంతాలకు చెందినవారు కావడం వల్ల విస్తృత ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు లెక్క. పేదలు, పట్టణవాసులు, వెనుకబడిన తరగతుల వారు, మహిళలు, రైతులు మొదలైనవారు ఎన్నికైనందువల్ల బిజెపికి వివిధ వర్గాలవారిలో ప్రాచుర్యం ఉందని తేలింది. ఉత్తరాఖండ్‌లోనూ బిజెపి చరిత్రాత్మకమైన విజయం సాధించింది. అక్కడ బిజెపి 46.5 శాతం ఓట్లు, మొత్తం 70 స్థానాలలో 57 సీట్లు సాధించింది. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో బిజెపి విజయం కేంద్ర ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసానికి చిహ్నం. ఈశాన్య రాష్ట్రాలలో బిజెపికి అంతకుముందు పెద్దగా ఆదరణ లేదు కాని ఇప్పుడు పరిస్థితి మారుతోంది. అంతకుముందు శాసనసభ ఎన్నికలలో మణిపూర్‌లో బిజెపికి కేవలం 2.1 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఒక్క సీటు కూడా రాలేదు. కాని 2017 ఎన్నికలలో బిజెపి 36.3 శాతం ఓట్లు సాధించి 21 స్థానాలు గెలుచుకుంది. అక్కడ బిజెపి నాయకత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. గోవాలో బిజెపి మళ్లీ విజయం సాధించింది. మహారాష్ట్రలో తొమ్మిది మునిసిపల్ కార్పొరేషన్లలో బిజెపి ఎనిమిదింటిని కైవసం చేసుకుంది. ముంబై మెట్రోపాలిటన్ మునిసిపాలిటీలో 82 సీట్లు గెలుచుకుంది. ఇన్ని స్థానాలు ఇంతవరకు ఎప్పుడూ సాధించలేదు. ఒడిశాలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. కలహండీలో ఉన్న తొమ్మిది స్థానాల్లో విజయం సాధించింది. మిగతా రాష్ట్రాలలో కూడా బిజెపి గణనీయమైన ఫలితాలు సాధించింది. రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, అసోం ఉప ఎన్నికలలో బిజెపి విజయం ప్రజలు పార్టీపై విశ్వాసం వ్యక్తం చేశారని, ప్రజానుకూల విధానాలను ఆమోదించారని రుజువైంది. బెంగాల్ ఉపఎన్నికలలో బిజెపి ఓట్ల శాతం పెరగడం అనుకూలమైన పరిణామం.

పెద్ద నోట్ల రద్దు తర్వాత జరిగిన ఎన్నికలలోనూ ప్రజలు బిజెపిని సమర్థించారు. అంటే అవినీతికి వ్యతిరేకంగా మోదీ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు హర్షిస్తున్నారు. పెద్ద నోట్ల రద్దును అన్ని పెద్ద రాజకీయ పార్టీలు విమర్శించినా ప్రజలలో మోదీ మీద అభిమానం తగ్గలేదు. 17 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు లేదా ఎన్డీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. పార్లమెంటులో


భూ ప్రపంచం మన మాతృభూమి – సమస్త మానవాళీ మన జాతి. – శ్రీ వీర సావర్కార్

మెజారిటీ ఉండడమే కాకుండా వివిధ శాసనసభల్లో కూడా ఎక్కువ మంది శాసన సభ్యులు ఉన్నారు.

### ఎన్డీఏ పార్టీలతో అభివృద్ధి శపథం

ఎన్డీఏలో ఉన్న 33 పార్టీలు బిజెపి అభివృద్ధి విధానాలను సమర్థిస్తున్నాయి. ఈ 33 పార్టీలు ప్రతి రాష్ట్రానికి, ప్రాంతానికి, సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. మోదీ నాయకత్వంలో సమైక్యంగా పని చేస్తోంది. ఎన్డీఏ పక్షాలు అధికారంలో ఉన్న చోట బిజెపి సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ తాను అధికారంలో ఉన్న రాష్ట్రాలలో భాగస్వామ్య పక్షాలను కలుపుకొని పోతోంది. తమిళనాడు, కేరళ, ఈశాన్య రాష్ట్రాలలో ఎన్డీఏకు మద్దతు పెరుగుతోంది.

### మూడేళ్లలో పేదల సంక్షేమ కార్యక్రమాలు

జన్‌ధన్ యోజన కింద 27.97 కోట్ల బ్యాంకు ఖాతాలు తెరిపించడంతో ఇంతకు ముందు బ్యాంకు ఖాతాలు లేని వారిని బీజేపీ ఆర్థిక వ్యవస్థ ప్రధాన స్రవంతిలోకి తీసు కొచ్చింది. గత 70 ఏళ్ల కాలంలో ఊహించడానికి కూడా వీలు లేనిది. జన్‌ధన్ ఖాతాలలో రూ.63,885 కోట్ల రూపాయలు జమయ్యాయి. ఆర్థిక కార్యకలాపాలను పెంపొందించడం కోసం రూ.6.6 కోట్ల రుణాలు అందజేసింది. స్టార్టప్, స్టాండప్ పథకం కింద ఈ రుణాలు ఇచ్చారు. గ్రామాల్లో మహిళల జీవితాలను మెరుగుపరచడానికి బిజెపి ప్రభుత్వం దాదాపు రెండు కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉజ్వల్ పథకం కింద మంజూరు చేసింది. విద్యుత్ సరఫరా విషయంలో కూడా ప్రభుత్వం అద్భుతంగా పని చేసింది. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినా విద్యుత్ సరఫరా లేని 18,000 గ్రామాలు ఉండేవి. అందువల్ల చీకటి పడితే సకల కార్యకలాపాలు స్తంభించిపోయేవి. 2018 నాటికి దేశంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అందించాలని సంకల్పించారు. ఇప్పటికే 12,586 గ్రామాలకు విద్యుత్ సరఫరా అందజేశారు. విద్యుత్తు పొదుపు చేయడానికి ఎల్ఈడీ బల్బుల వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇంతవరకు 11.8 కోట్ల ఎల్ఈడీ బల్బులు సరఫరా చేశారు. దీని వల్ల రూ.11.30 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి. శత్రువుల ఆస్తుల బిల్లును ఆమోదింప చేయడంలో ప్రభుత్వం విజయ వంతం అయింది. తీర ప్రాంతాలలో జాలర్ల మీద శ్రద్ధ తీసుకుంటోంది. పంటల బీమా, భూసార పరీక్ష, ప్రధానమంత్రి సాగునీటి పథకం వల్ల రైతులకు మేలు జరిగింది.

### వేగంగా ఆర్థికాభివృద్ధి

జీఎస్టీ బిల్లు ఆమోదింప చేసినందుకు బిజెపి ప్రధానమంత్రిని, ఆర్థిక మంత్రి జైట్లీని అభినందిస్తోంది. జీఎస్టీ బిల్లు ఆమోదించడం చరిత్రాత్మకమైన సంఘటన. దీనివల్ల దేశంలో ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయి. వ్యాపారం చేయడం సులువు అవుతుంది. ఆర్థిక అడ్డంకులు తొలగుతాయి. వ్యాపార రంగం అభివృద్ధి చెందుతుంది.

### ఎన్నికల సంస్కరణలు, విరాళాల్లో పారదర్శకత

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని బిజెపి మొదటి నుంచీ భావిస్తోంది. రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాల మొత్తాన్ని ఇదివరకు ఉన్న రూ.20,000 నుంచి రూ.2000కు తగ్గించారు.

### రక్షణ రంగంలో స్వావలంబన

రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలని బిజెపి మొదటి నుంచి చెప్తోంది. ఇందులో భాగంగానే 2017 మార్చి 1న యుద్ధ విమానాలను అడ్డుకునే అత్యంత వేగవంతమైన స్వదేశీ యుద్ధ విమానాన్ని పరీక్షించారు.

### అంతరిక్షంలో విజయాలు

ఒకేసారి 194 ఉపగ్రహాలను ప్రయోగించి ఇస్రో ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇలాంటి ప్రయోగం ప్రపంచంలో ఇదే తొలిసారి. ఇంతకుముందు రష్యా 37 ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించింది. ఉపగ్రహ ప్రయోగాల కోసం ఒకప్పుడు మనం ఇతర దేశాల మీద ఆధారపడే వాళ్లం. ఈ రంగంలోనూ స్వావలంబన సాధించాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

### భీం యాప్

2014లో మోదీ అధికారం చేపట్టినప్పటి నుంచి డిజిటల్ ఇండియాలో కీలకమైన పనులు జరుగుతున్నాయి. పెద్ద నోట్ల రద్దు తర్వాత డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం కోసం మోదీ భీం యాప్‌ను ప్రారంభించారు. దీనికి త్వరలోనే ఆదరణ లభించింది. ఆరంభంలో కూడా కోటి 25 లక్షల మంది ఈ యాప్‌ను వినియోగించారు.

### జాతీయ ఆరోగ్య విధానం

2017 జాతీయ ఆరోగ్య విధానాన్ని రూపొందించినందుకు బిజెపి కేంద్ర మంత్రివర్గాన్ని అభినందిస్తోంది. దీని వల్ల అందరికీ వైద్య సదుపాయాలు అందుతాయి. పెద్ద రోగాలు వస్తే ఉచిత చికిత్స అందించి వైద్య పరీక్షలు, మందులు తక్కువ ధరకు అందించడానికి వీలుగా ఈ విధానం రూపొందించారు. ఆయుష్ వ్యవస్థలను మిగతా వైద్య విధానాలతో సమీక ృతం చేశారు. అధునాతన సాంకేతికత, సాంప్రదాయికమైన వైద్య విధానాల ప్రయోజనాలు పొందడానికి ఈ విధానం ఉపకరిస్తుంది.

### వెలుగుతున్న భారత్

మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయంగా భారత్ గౌరవం పెరిగింది. ఇప్పుడు అన్ని దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు రూపొందించే అన్ని నివేదికలు భారత్ అధిక అవకాశాలున్న దేశంగా చెప్తున్నాయి. ప్రపంచ దేశాలతో భారత సంబంధాలు మెరుగు పడ్డాయి. వాణిజ్య, దౌత్య, వ్యూహాత్మక రంగాల్లో భారత్ గౌరవం ఇనుమడించింది. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండడమే దీనికి కారణం. మోదీ దేశాభివృద్ధికి నిబద్ధుడై ఉన్న నాయకుడు. ఆయన పని తీరు, అనుసరించే విధానాలు, ప్రజా సంక్షేమం, బలమైన నాయకత్వం అంతర్జాతీయ స్థాయిలో ఆమోదం పొందాయి.

2014 ఎన్నికల తర్వాత పార్లమెంటు సెంట్రల్ హాలులో బిజెపి ఎంపీలను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు మోదీ ఇలా చెప్పారు: "మనం ఇక్కడికి పదవుల కోసం రాలేదు. 125 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి, బాధ్యత నిర్వర్తించడానికి వచ్చాం. జీవితంలో పదవి ముఖ్యమైందే కాని బాధ్యత అంతకన్నా ముఖ్యమైంది. ఈ బాధ్యత నిర్వర్తించడానికి మనం అంకితం కావాలి." గత మూడేళ్లుగా మోదీ ఈ వాగ్దానాన్ని అమలు చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా వారి విశ్వాసం చూరగొనడానికి ప్రయత్నిస్తామని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతజయంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలని కార్యకర్తలను బిజెపి కోరుతోంది. ఈ అభివృద్ధిని, సంక్షేమంతో కూడిన విధానాలను కొనసాగించడానికి 2019 ఎన్నికలలో మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని ఎన్నుకుంటామని దీక్షబూనాలని ప్రజలకు బిజెపి విజ్ఞప్తి చేస్తోంది.

**–జనసందేశ్ ప్రతినిధి**

సంస్థాగతం

# బీసీల కోసం బిజెపి చారిత్రాత్మక నిర్ణయం

## (భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానం)

లోక్‌సభలో తొలి ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇలా అన్నారు: "మనం పండిత దీన్ దయాళ్ ఉపాధ్యాయ బోధనలతో పెరిగిన వాళ్లం. ఆయన మనకు 'అంత్యోదయ' సూత్రాలు తెలియజెప్పారు. పేదరికంతో పోరాడడానికి మనం ప్రజలను సాధికారులను చేయాలి. అన్ని ప్రభుత్వ వ్యవస్థలను దీని కోసం వినియోగించాలి. సమాజంలో అట్టడుగున ఉన్నవారిని సాధికారుల్ని చేయడానికి మన విధానాలు తోడ్పడాలి. మనం ఈ లక్ష్యంతో పని చేస్తేనే సమాజ సంక్షేమానికి పాటుపడగలం."



గత మూడేళ్ల కాలంలో గౌరవనీయ ప్రధాని ఈ దిశగానే కృషి చేశారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినందుకు బిజెపి ప్రధాని మోదీని అభినందిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయిన తర్వాత ఈ చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా సుదూర ప్రాంతాలలో నివసిస్తున్న వారికి దీనివల్ల ఉపకారం జరుగుతుంది. దీని వల్ల పేదల జీవన పరిస్థితులు మెరుగుపడి వారు ప్రధాన జన జీవన స్రవంతిలో కలవడానికి అవకాశం వస్తుంది. వెనుకబడిన తరగతుల వారికి సామాజిక న్యాయం సాధించడానికి వీలుంటుంది.

### చారిత్రక నిర్ణయంతో ప్రయోజనాలు

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల సమాజంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుంది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినందు వల్ల షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల కమిషన్ల లాగే ఈ కమిషన్ కూడా శక్తిమంతంగా తయారవుతుంది. ఇంతవరకు ఈ కమిషన్ ఏ కులాలను వెనుకబడిన కులాల జాబితాలో ఉంచేయాలి లేదా తీసేయాలి అనే విషయంలో ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికే పరిమితమయ్యేవి. కాని ఇక మీదట సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సమర్థంగా పని చేయగలుగుతుంది. అంతే కాకుండా రాజ్యాంగంలోని 16(4), 15(4) అధికరణాల ప్రకారం వెనుకబడిన వర్గాల సంక్షేమానికి, సాధికారికతకు కృషి చేయగలుగుతుంది. అందరినీ సమానంగా చూడాలన్నదే బిజెపి విధానం. కులం లేదా చదువు కారణంగా ఎవరినీ చిన్నచూపు చూడకూడదన్నది బిజెపి అభిప్రాయం.

### కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీల బీసీ వ్యతిరేకత

వెనకబడిన తరగతుల వారి అభ్యున్నతికి మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తున్నందువల్ల కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు నిరాశకు గురవుతున్నాయి. ఈ పార్టీలు ఎప్పుడూ వెనకబడిన తరగతుల వారి ప్రయోజనాలను అణచివేశాయి, వారికి ఉత్తుత్తి ఆశలు మాత్రమే కల్పించాయి.

ఈ విషయంలో రాజ్యసభలో కాంగ్రెస్ అనుసరించిన విధానం వెనకబడిన వర్గాల పట్ల వారి వైఖరి ఏమిటో స్పష్టం చేస్తోంది. వెనకబడిన వర్గాల వారి కోసం కాంగ్రెస్ తీసుకున్న నిర్దిష్టమైన చర్య ఏమీ లేదు. బిజెపికి ప్రజలు అధికారం అప్పగించినందువల్ల ఈ అంశానికి ప్రాధాన్యం ఇచ్చింది. అందుకే కాంగ్రెస్ వికలం అవుతున్నట్లుంది. కాకా కాలేల్కర్ కమిషన్ (1950), మండల్ కమిషన్ (1979)లో నివేదికలు ఇచ్చినా కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు. వెనకబడిన వర్గాల కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించాలని ఓబీసీ పార్లమెంటరీ కమిటీతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రధానిని అభ్యర్థించారు. ఆ ప్రకారమే బిజెపి ప్రభుత్వం ఈ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించింది. కాని కొన్ని పార్టీలు రాజ్యసభలో ఈ చర్యను వ్యతిరేకించడం దురదృష్టకరం.

ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయడం రాజకీయాలలో మామూలు కావొచ్చు కాని వెనకబడిన తరగతుల వారి జీవన పరిస్థితులను మెరుగుపరిచే చర్యను వ్యతిరేకించడం సరైంది కాదు. చాలాకాలంగా అవకాశాలు లేని వారికి ఇప్పుడు అవి అందాలి. రాజకీయాల కోసమే ఇలాంటి చర్యను వ్యతిరేకించకూడదు. కాంగ్రెస్ వ్యతిరేకిస్తుండగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు, అమిత్ షా నాయకత్వంలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సంకల్పానికి గట్టి మద్దతు ఇచ్చాయి. కాంగ్రెస్ వైఖరిని బిజెపి ఖండిస్తోంది.

చరిత్రాత్మకమైన ఈ నిర్ణయం గురించి ప్రజలకు తెలియజెప్పాలని పార్టీ కార్యకర్తలను, సామాజిక సంస్థలను బిజెపి కోరుతోంది. ఇది సమాజంలో సమానత్వం సాధించడానికి మోదీ తీసుకున్న చర్య. ఈ సందేశాన్ని అందరికీ అందించవలసిన బాధ్యత ప్రతి నాయకుడి మీద ఉంది. అప్పుడే మారుమూల ప్రాంతాలలో ఉన్న వారికి న్యాయం చేయగలం. వెనకబడిన తరగతుల వారికి రాజ్యాంగపరంగా, చట్టపరంగా ఉన్న హక్కుల గురించి తెలియజెప్పాలి. ఈ మహత్తర నిర్ణయం తీసుకున్నందుకు బిజెపి ప్రధాని మోదీని అభినందిస్తోంది.

–జనసందేశ్ ప్రతినిధి



సాధారణంగా విజ్ఞులు వింటారు, మేధావులు మాట్లాడుతారు, మూర్ఖులు వాదిస్తారు.

# ఎన్డీఏతో భారత్‌లో సానుకూల మార్పు

**(ఢిల్లీలో ఏప్రిల్ 10న జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆమోదించిన తీర్మానం)**

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా శాసనసభ ఎన్నికల విజయానికి ప్రధాన మంత్రి మోదీని ఎన్డీఏ అభినందిస్తోంది. ఇది ఎన్డీఏ అనుసరించిన పేదల అనుకూల విధానాలకు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు దక్కిన విజయం. మార్పు, అభివృద్ధికి మోదీ ప్రతీకగా నిలిచారు. మోదీ సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ (అందరితో కలిసి, అందరి అభివృద్ధి) నినాదంతో అనేక పథకాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం వల్లే ఎన్నికల్లో విజయం సాధ్యమైంది. మూడేళ్లుగా అద్భుత పరిపాలనతో అభివృద్ధి సాధించినందుకు ఎన్డీఏ మోదీని అభినందిస్తోంది. ప్రజల ఆకాంక్షలు తీర్చి అభివృద్ధికి అనేక అవకాశాలు కల్పించారు. ప్రజల ఆకాంక్షలకు పెద్దపీటవేస్తూ ఎన్డీఏ తీసుకొచ్చిన విధానాలతో అందరికీ ఆర్థిక న్యాయం సమకూరుతోంది. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పౌరుడిలో విశ్వాసం పెంపొందింప చేస్తోంది. ఈ కూటమి సమాజంలోని అన్ని వర్గాలలో విస్తరిస్తోంది. అన్ని ప్రాంతాల్లోనూ వ్యాపిస్తోంది.

కొత్త పథకాలు ప్రారంభించినందుకు, పటిష్ట నిర్ణయాలు తీసుకుంటున్నందుకు ప్రభుత్వాన్ని ఎన్డీఏ అభినందిస్తోంది. ఆరోగ్యం, పారిశుద్ధ్యం పెంపొందింప చేయడానికి సమర్థమైన విధానాలు అమలు చేస్తోంది. స్వచ్ఛ భారత్ అభియాన్ లాంటివి దీనికి తార్కాణం. కార్మికుల సంక్షేమానికి, యువకులకు ఉపాధి కల్పించడానికి, నైపుణ్యం పెంపొందింప చేయడానికి, వ్యవసాయదారుల ఆదాయం పెంచడానికి, పేదలు అభివృద్ధికి ప్రారంభించిన ముద్ర, మౌలిక సదుపాయాల కల్పన, ఆదర్శ్ గ్రామ్ పథకం, స్మార్ట్‌సిటీస్, గ్రామీణ విద్యుదీకరణ, డిజిటల్ సదుపాయాలు, ఈశాన్య రాష్ట్రాలను ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న చర్యలు.

అతివృష్టి, అనావృష్టి నష్టాలను ఎదుర్కోవడానికి రైతుల కోసం విశేషమైన చర్యలు తీసుకుంది. వ్యవసాయాభివృద్ధి, రైతులు, వ్యవసాయంపై ఆధారపడ్డ ఇతరుల సామాజిక భద్రతకు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, ఉద్యోగ నైపుణ్యాలు మెరుగుపర్చడానికి, గ్రామాల్లో భూమి లేని వారికి సామాజిక భద్రత కల్పించడానికి ఎన్డీఏ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.

ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకోవడానికి గ్రామాల్లో వైద్య వసతులు ఉండేవి కావు. ఈ ప్రభుత్వం సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంది. ముఖ్యంగా పేదలకు, అణగారిన వర్గాలకు ఈ ప్రయోజనాలు కల్పించడానికి పాటు పడుతోంది. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పింఛన్ పథకం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వల్ల సామాజిక భద్రత సాధ్యం అవుతుంది.

మూడేళ్ల ఎన్డీఏ పాలనలో పేదరికాన్ని నిర్మూలించడానికి అనేక చర్యలు తీసుకున్నారు. సామాజిక సంక్షేమాన్ని, అభివృద్ధి కలగలిపి ఎన్డీఏ ముందుకు సాగుతోంది. యూపీఏ తాయిలాలు విదిలించే పద్ధతి అనుసరించడం వల్ల పేదరికాన్ని పంచినట్టయ్యేది. ప్రజలు అభివృద్ధి చెందాలంటే మెరుగైన సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఉండాలని ఎన్డీఏ భావిస్తోంది. అందరి అభివృద్ధే ఎన్డీఏ లక్ష్యం.

ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని, దౌత్య చర్యలను ఎన్డీఏ అభినందిస్తోంది. దీని వల్ల భారత్ ప్రధాన శక్తిగా తయారవుతోంది. ప్రధాన దేశాలతో గత మూడేళ్లలో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి. దేశ భద్రత కోసం పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్‌ను కూడా ఎన్డీఏ అభినందిస్తోంది.

మోదీ నాయకత్వంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందే దేశంగా మారింది. ఆర్థిక నిపుణులు, బహుళ జాతి సంస్థలు భారత అభివృద్ధిని గుర్తిస్తున్నాయి. ఎన్డీఏ ప్రవేశ పెట్టిన అనేక కార్యక్రమాలను ఈ సంస్థలు కొనియాడాయి. ఇది యాదృచ్ఛికం కాదు. ప్రభుత్వ విధానాలతోనే ఇది సాధ్యమైంది. యూపీఏ నుంచి వారసత్వంగా వచ్చిన అవినీతి వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి ఎన్డీఏ అనేక చట్టాలు తీసుకొచ్చింది.

పారదర్శకత, అవినీతి రహిత, కుంభకోణాలు లేని పాలన, మెరుగైన ద్రవ్య విధానాలతో దేశంలో వ్యాపారం సరళతరమైంది. దేశానికి అధిక పెట్టుబడులు సమకూరాయి. మేక్ ఇన్ ఇండియా (భారత్‌లో తయారీ), స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా సాకారమయ్యాయి.

దేశంలో ఒకే పన్ను విధానం అమలు చేయడానికి జీఎస్టీకి అవకాశం కల్పించినందుకు మోదీ ప్రభుత్వాన్ని ఎన్డీఏ అభినందిస్తోంది. ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఇటీవలే ఆమోదించాయి. సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన వర్గాల కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినందుకూ ఎన్డీఏ ప్రభుత్వాన్ని అభినందిస్తోంది.

ఎన్డీఏ సహకార ఫెడరల్ విధానం వల్ల రాష్ట్రాలు సాధికారం అవుతున్నాయి. ఆర్థిక కేటాయింపుల్లో నిర్ణయాలు తీసుకోవడంలో రాష్ట్రాలకు వెసులుబాటు కలుగుతోంది. కేంద్ర నాయకత్వంలో రాష్ట్రాలు దేశంలోని పౌరులందరినీ సాధికారులను చేయడానికి అవకాశం వచ్చింది. గత మూడేళ్ల కాలంలో భారత్‌లో వేగవంతమైన మార్పు వచ్చింది. పారదర్శకత పెరిగింది. అభివృద్ధి సాధ్యమవుతోంది.

ఈశాన్య ప్రాంతాన్ని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అనేక చర్యలు తీసుకున్నాం. సంపన్నమైన, శక్తిమంతమైన దేశంగా భారత్‌ను తయారు చేయడానికి మోదీ విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. ఆయనకు ఎన్డీఏ పక్షాలతో పాటు ప్రజలూ మద్దతు ఇస్తున్నారు. మోదీ నాయకత్వంలో ఆర్థికాభివృద్ధి కొనసాగుతుందన్న విశ్వాసం ఎన్డీఏకు ఉంది. మోదీ నాయకత్వంలో మనకు ఎదురయ్యే సవాళ్లను కూడా అవకాశాలుగా మార్చుకునే వీలుంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగడానికి 2019 ఎన్నికలలో కూడా మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని సమర్థించాలని ఎన్డీఏ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.

**-జనసందేశ్ ప్రతినిధి**




# శాఖోపశాఖలు విస్తరించిన మహావృక్షం.. బిజెపి

భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత కీలక చారిత్రక సందర్భాన బిజెపి 37వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకొంది. ఈ ప్రయాణం సాధారణమైంది కాదు. ఒక జాతీయవాద పార్టీగా ఆవిర్భవించి, జాతీయ పార్టీగా మారి, సామాన్య ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని క్రమంగా దేశమంతటా విస్తరించడం బిజెపి చారిత్రక గమనంలో అపూర్వ ఘట్టం. లక్షలాది కార్యకర్తలు అహర్నిశలు కృషి చేసి బిజెపి సిద్ధాంతాన్ని విస్తరింపజేసినందు వల్లే పార్టీకి నేడు దేశవ్యాప్త ఆమోదయోగ్యత లభించిందనవచ్చు. అటల్ బిహారి వాజ్‌పేయి, అద్వానీల నాయకత్వంలో పరిణతి చెందిన బిజెపి ఇప్పుడు నరేంద్ర మోదీ నేతృత్వం, అమిత్ షా సారథ్యంలో కొత్త శిఖరాలను అధిరోహించింది. మరింత విస్తరిస్తోంది! కాంగ్రెస్, కమ్యూనిస్టులకు ప్రత్యామ్నాయంగా, పటిష్ఠ జాతీయవాద సిద్ధాంతం ఆధారంగా ఏర్పడిందే బిజెపి! పార్టీ ఆవిర్భావానికి ఓ చరిత్ర ఉంది. దానికో సిద్ధాంతం ఉంది. 1980 ఏప్రిల్ 5, 6 తేదీల్లో ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా మైదానంలో జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సులో దాదాపు 3,500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ పేరుతో కొత్త రాజకీయ పక్షం ఏర్పడాలని ఏప్రిల్ 6న సదస్సులో తీర్మానించారు. వాజ్‌పేయిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కమలాన్ని కొత్త చిహ్నంగా, మూడింట ఒకవంతు ఆకుపచ్చ, మిగిలిన రెండు భాగాల్లో కాషాయం రంగుపై చిత్రించిన కమలంతో జెండాను నిర్ణయించారు. ఆ తరవాత 1980 డిసెంబర్ 28-30 తేదీల్లో ముంబయిలో జరిగిన బిజెపి జాతీయ మండలి ప్లీనరీ సదస్సులో అటల్‌జీ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమైంది. 'ఒక చేతిలో బిజెపి రాజ్యాంగం, మరో చేతిలో సమానత్వ నినాదంతో మనం ముందడుగు వేద్దాం...' అని ఆయన ప్రకటించారు. 'అంధేరా ఛటేగా, సూరజ్ నికలేగా... ఔర్ కమల్ నికలేగా'... (అంధకారం అస్తమిస్తుంది, సూర్యుడు ఉదయిస్తాడు... కమలం వికసిస్తుంది) అని ఆయన భవిష్యవాణి వినిపించారు.



**యం.వెంకయ్య నాయుడు**
కేంద్ర పట్టణాభివృద్ధి, సమాచార ప్రసారాల శాఖ మంత్రి


### ఇంతింతై వటుడింతై...

వాజ్‌పేయి సారథ్యంలో 1998, 1999ల్లో బిజెపి అధికారంలోకి వచ్చింది. నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ తప్ప దేశాన్ని మరెవరూ పాలించలేరన్న భ్రమలు కొనసాగుతున్న రోజులవి. ఆ తరుణంలో ప్రధాని పగ్గాలు చేపట్టిన వాజ్‌పేయి భారత్‌ను అభివృద్ధి పథంలోకి నడిపించారు. అనుసంధాన విప్లవానికి శ్రీకారం చుట్టారు. కార్యదక్షతతో

> **అటల్ బిహారి వాజ్‌పేయి, అద్వానీల నాయకత్వంలో పరిణతి చెందిన బిజెపి ఇప్పుడు నరేంద్ర మోదీ నేతృత్వం, అమిత్ షా సారథ్యంలో కొత్త శిఖరాలను అధిరోహించింది. మరింత విస్తరిస్తోంది! కాంగ్రెస్, కమ్యూనిస్టులకు ప్రత్యామ్నాయంగా, పటిష్ఠ జాతీయవాద సిద్ధాంతం ఆధారంగా ఏర్పడిందే బిజెపి! పార్టీ ఆవిర్భావానికి ఓ చరిత్ర ఉంది.**

దాదాపు 23 పార్టీలను ఒక్కతాటిపై నిలిపి అయిదేళ్లపాటు జనరంజకంగా పాలించారు. అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. బిజెపి ఆవిర్భావం నుంచీ లోక్‌సభలో ఆ పార్టీ సభ్యుల సంఖ్య పెరుగుతూనే వస్తోంది. 1984లో ఇందిరాగాంధీ మరణానంతరం కాంగ్రెస్ పట్ల సానుభూతి పవనాలు వీచాయి. ఆ నేపథ్యంలో ఎనిమిదో లోక్‌సభలో బిజెపి రెండు సీట్లకే పరిమితమైంది. ఆపై అద్వానీ రథయాత్ర తదనంతర పరిణామాల వల్ల బిజెపికి ప్రజల మద్దతు పెరుగుతూ వచ్చింది. తొమ్మిదో లోక్‌సభలో 85సీట్లు, 10వ లోక్‌సభలో 120 సీట్లు, 11వ లోక్‌సభలో 161 సీట్లు, 12వ లోక్‌సభలో 182 సీట్లు, 13వ లోక్‌సభలో 182 సీట్లు రావడం ఇందుకు నిదర్శనం. ఆ తరవాత 14వ లోక్‌సభలో బలం 138 సీట్లకు, 15వ లోక్‌సభలో 116 సీట్లకు తగ్గినా.. 2014లో నరేంద్ర మోదీని ప్రధాని అభ్యర్థిగా రంగంలోకి దించిన తరవాత ప్రజలకు బిజెపిలో దీటైన ప్రత్యామ్నాయం కనబడింది. ఎన్నడూ లేనంతగా బిజెపిని 282 స్థానాల్లో ప్రజలు గెలిపించారు. ప్రప్రథమంగా కాంగ్రెసేతర ప్రత్యామ్నాయానికి పూర్తి మెజారిటీ ఇచ్చారు. మిత్రపక్షాలతో కలిసి నేడు ఎన్డీయే సంఖ్యాబలం 352కు పెరిగింది.

దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ వంటి ఇతర రాష్ట్రాల్లోనూ బిజెపి తాజాగా సాధించిన విజయం చిరస్మరణీయమైనది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వ అభివృద్ధి అజెండా పట్ల ప్రజలు మరోసారి తమ విశ్వాసం ప్రకటించారు. కుల, మత రాజకీయాలను అధిగమించి అభివృద్ధి, సుపరిపాలన అజెండాను ప్రజల ముందుకు తెచ్చిన ప్రధాని మోదీ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. చరిత్రాత్మకమైన పెద్దనోట్ల రద్దు నిర్ణయానికి... నల్లధనం, అవినీతిపై మోదీ పోరాటానికి ఈ ఎన్నికల ఫలితాలు అండగా నిలిచాయి. కుటుంబ పాలన, బుజ్జగింపు రాజకీయాలకు ఈ ఎన్నికలు తిలోదకాలిచ్చాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని 403 స్థానాల్లో 325 బిజెపికి ఇచ్చి ప్రజలు ఆ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో మొత్తం 690 సీట్లలో బిజెపి 406 స్థానాలు సాధించింది. ఓట్ల శాతం సైతం గణనీయంగా పెరిగింది. ఉత్తరాఖండ్‌లో 40 శాతం నుంచి 46.5 శాతానికి, మణిపూర్‌లో 2.13 శాతం నుంచి 36.3 శాతానికి, గోవాలో 30 శాతం నుంచి 32.5 శాతానికి బిజెపి ఓట్ల శాతం మెరుగైంది.

బిజెపి చారిత్రక ప్రయాణంలో ఎన్నో అపవాదులు, అపోహలు, తప్పుడు ముద్రలకు లోనైంది. బిజెపిని ఉత్తరాది రాజకీయ పక్షంగా, వ్యాపారుల పార్టీగా, అగ్రవర్ణాల పార్టీగా, చివరకు శాకాహారుల పార్టీగా కూడా చిత్రించారు. మతతత్వ రాజకీయ పక్షమనీ అన్నారు. నేను జనసంఘ్‌లో 'వాలంటీర్'గా పనిచేయాలనుకున్నప్పుడు ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నన్ను నిరుత్సాహపరచారు. 'అది


అందరికీ సేవకుడైన వాడే వారికి నిజమైన యజమాని. - స్వామి వివేకానంద

ఉత్తరాది పార్టీరా... దక్షిణాదిన దానికి బలం ఎక్కడుంది...' అని అన్నారాయన. అలాంటి పార్టీ ఇప్పుడు అంచెలంచెలుగా విస్తరించి ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పక్షంగా ఎదిగింది. పదకొండు కోట్ల మంది ఈ పార్టీలో సభ్యులుగా ఉన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో బిజెపికి ప్రస్తుతం 352మంది సభ్యులున్నారు. దేశవ్యాప్తంగా శాసనసభల్లో పార్టీకి 1,385మంది ఎమ్మెల్యేలున్నారు. పదిహేను రాష్ట్రాల్లో బిజెపి దాని మిత్రపక్షాలు.. 11 రాష్ట్రాల్లో బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చాయి. భౌగోళిక ప్రాతిపదికన దేశంలో 65 శాతం భూభాగంలో పార్టీ విస్తరించింది. జనాభాలో 59 శాతం ప్రాతినిధ్యం కలిగిన రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలున్నాయి. ఒకప్పుడు బిజెపిని అగ్రవర్ణాల పార్టీ అని ఎద్దేవా చేశారు. కానీ, పార్టీలో షెడ్యూల్డు కులాల సభ్యులే నేడు పార్లమెంటులో అధికంగా ఉన్నారు. గిరిజన ఎంపీలు అత్యధిక సంఖ్యలో బిజెపిలోనే ఉన్నారు. దేశంలో అత్యధిక సంఖ్యలో వెనకబడిన వర్గాల ఎంపీలు, రైతు ప్రతినిధులు, యువతరం ప్రతినిధులు పార్లమెంటులో అందరికన్నా బిజెపిలోనే ఎక్కువ. మహిళా ఎంపీల్లోనూ అధికులు పార్టీలోనే ఉన్నారు. (ఈ సంఖ్య ఇంకా పెరగాల్సి ఉంది). వాజ్‌పేయి సారథ్యంలో తొలిసారి ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం దేశంలో అనుసంధాన విప్లవానికి, స్వావలంబనకు పునాదులు వేసింది. ప్రస్తుతం నరేంద్ర మోదీ నేతృత్వంలో సంస్కరణ, ఆచరణ, పరివర్తన (రిఫార్మ్, పెర్ఫామ్, ట్రాన్స్‌ఫామ్) మంత్రంగా సమాజంలోని ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు చేరవేసేందుకు కృషి జరుగుతోంది. సమాజంలో అన్ని వర్గాలను చేరుకోవడమే 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' (అందరితో కలిసి అందరి అభివృద్ధి) లక్ష్యం. పేదరిక నిర్మూలన, ఆర్థిక వ్యత్యాసాలు తొలగించడం, అవినీతిపై పోరాటం, నల్లధనాన్ని వెలికి తీయడం, పారదర్శక, కుంభకోణాలు లేని స్వచ్ఛమైన పాలన అందించడం.. పేదలు, రైతులు, మహిళలు, మధ్యతరగతి వర్గాలకు అనుకూలమైన ప్రభుత్వాన్ని సాకారం చేయడం మోదీ ప్రభుత్వ ధ్యేయం. ఈ నమూనా పాలన, అభివృద్ధి పథంలో సాధించిన విజయాలు మోదీని ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలబెట్టాయి. ఆయన పేద ప్రజలకు ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు దేశం అంతటా

## దేశానికే తొలి ప్రాధాన్యం



బిజెపి సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ప్రవచించిన అంత్యోదయ సిద్ధాంతానికి అనుగుణంగా సమాజంలో అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు చేరవేయాలనే ధ్యేయమే పార్టీని ప్రజలకు చేరువ చేసింది. ఉత్పత్తిని, సంపదను పెంచి అందరికీ పంచాలన్నదే బిజెపి ప్రధాన లక్ష్యం. దేశమే తొలి ప్రాధాన్యంగా, ఆ తరవాత పార్టీ ప్రాముఖ్యంగా ప్రస్థానిస్తున్న బిజెపిలో స్వప్రయోజనాలది చిట్టచివరి స్థానమే!

అస్థిరత, విధానాల ప్రతిష్టంభన, నాయకత్వలేమి కొనసాగుతున్నాయి. ఆ తరవాత మోదీ ప్రభుత్వం ఈ జడత్వాన్ని బద్దలు కొట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం స్వతంత్ర భారత చరిత్రలో వినూత్న పరిణామం. మూడు సంవత్సరాల పాలన తరవాత వెనక్కి తిరిగి చూస్తే ఎవరూ వేలెత్తి చూపలేని విధంగా అద్భుత పాలన సాధ్యపడింది. ఒక్క అవినీతి ఆరోపణ కానీ, కుంభకోణం కానీ మచ్చుకైనా తలెత్తలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్తృత్వం, వ్యక్తిత్వం, వక్తృత్వం, నేతృత్వం కారణంగా పార్టీకి దేశవ్యాప్త ఆమోదం లభిస్తోంది. బిజెపి అధ్యక్షుడు అమిత్ షాతో కలిసి ఆయన పార్టీని దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సన్నిహితం చేశారు.

### మహనీయుల బాటలో...

ప్రతి స్థాయిలోనూ బిజెపికి సమర్థ నాయకత్వం ఉంది. అన్ని దశల్లో ఉన్న నేతలను గౌరవించి వారి ద్వారా ఆశయాలను ముందుకు తీసుకుపోవడం వల్లనే పార్టీ దినదిన ప్రవర్ధమానమవుతోంది. అద్వానీ, వాజ్‌పేయి, మురళీ మనోహర్ జోషీ తదితరులు పార్టీకి ఆదర్శంగా నిలిచారు. నానాజీ దేశ్‌ముఖ్, జగన్నాథరావు జోషీ, సుందర సింగ్ భండారి, ఠాక్రే, యజ్ఞదత్ శర్మ, ప్యారేలాల్ ఖండేలాల్ వంటి నాయకులు ఎనలేని త్యాగాలు చేసి పార్టీని విస్తరింపజేశారు. అటల్ జీ, అద్వానీ తరవాత అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించినవారంతా తమవంతు కృషి చేసి పార్టీ విస్తరణకు తోడ్పడ్డారు. బిజెపి ఒక ప్రవాహం లాంటిది. అది కొత్త గాలుల్ని, నీటిని మోసుకుంటూ నిత్యం కళకళలాడుతూ స్వచ్ఛంగా, నవనవోన్మేషంగా సాగుతోంది. ఈనాటి బిజెపి అటు చరిత్రకు, ఇటు ఆధునికతకు సంకేతం. అటు గత వైభవానికి, ఇటు మారుతున్న కాలానికి ప్రాతినిధ్యం వహించగల గొప్ప లక్షణం బిజెపి సొంతం. ప్రత్యర్థులు తప్పుడు ప్రచారాలతో ఎంత బురద చల్లుతున్నప్పటికీ సత్యం పార్టీ వైపు ఉన్నందువల్లే అది నిత్యనూతనంగా మారుతోంది. కాలానికి ఎదురీది సమకాలీనంగా ఎదుగుతోంది.

ఒకప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా విపక్షాలు ఏకమైనట్లే ఇవాళ బిజెపికి వ్యతిరేకంగా ప్రత్యర్థి పక్షాలన్నీ ఒకటి కావాలని.. అప్పుడే బిజెపి గట్టిపోటీ ఇవ్వగలమనే అభిప్రాయం కొందరు వ్యక్తం చేస్తున్నారు. కానీ, అది ఆచరణ సాధ్యం కాదు! ఎందుకంటే కాంగ్రెస్ తన మౌలిక లక్షణాలను కోల్పోయింది. నిజాయతీని పక్కన పెట్టి అప్రజాస్వామిక లక్షణాలను, అవినీతిని ప్రోత్సహించింది. కుటుంబ వారసత్వ రాజకీయాలకు అది ప్రతీక అయింది. బిజెపికి అలాంటి లక్షణాలు లేవు. సుపరిపాలన, అభివృద్ధిలో అందరికీ భాగస్వామ్యం కల్పించడం, సమాజంలో అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడమే ధ్యేయమైన బిజెపిని ప్రజలనుంచి దూరం చేయడం సమీప భవిష్యత్తులో ఏ పార్టీకీ, కూటమికీ సాధ్యం కాదన్నదే నా అభిప్రాయం. ఈ 37ఏళ్లలో బిజెపి 50శాతం విజయాలు మాత్రమే సాధించిందని అంగీకరించక తప్పదు. సమాజంలోని మరిన్ని వర్గాలకు, దేశంలో ఇతర ప్రాంతాలకు బిజెపి చేరుకోవాల్సి ఉంది. ఇవాళ మారుమూల గ్రామాల్లోనూ మోదీ అంటే ఎవరో తెలుసు. ఆయనపై వారికి అభిమానం ఉన్నది. అయినా, బిజెపి మరింత విస్తరించాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా మైనారిటీల విశ్వాసం చూరగొనాల్సి ఉంది. ఎందుకంటే దేశ జనాభాలో 15 శాతం మైనారిటీలు ఉన్నారు. దేశాభివృద్ధిలో వారి పాత్రా కీలకమే. బిజెపి తమ ప్రయోజనాలను కూడా కాపాడుతుందనే నమ్మకం వారిలో కలిగించాలి. ఎవర్నీ బుజ్జగించడం బిజెపి చేయదని, అదే సమయంలో అందరికీ న్యాయం చేకూరుస్తుందనే సందేశం వ్యాప్తి కావాలి. భావనాత్మక అంశాలెన్నో ఉన్నప్పటికీ మౌలిక ప్రజాసమస్యలపై దృష్టి కేంద్రీకరించి దేశాభివృద్ధి కోసం, అన్ని వర్గాల అభివృద్ధి కోసం మరింత పాటుపడాల్సిన అవసరం ఉంది! ■

# అధికారం దిశగా అడుగులు

బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 6 నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు తెలంగాణవ్యాప్తంగా నిర్వహించిన 'సామాజిక సమరసత' పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పార్లమెంట్ నియోజకవర్గాల్లో కేంద్రమంత్రులు జాతీయ నాయకులు పర్యటించారు. రోజంతా నియోజకవర్గాల్లో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ బిజెపి పదాధికారులు, మేధావులతో సమావేశం, దళితవాడలో సహపంక్తి భోజనం, పోలింగ్ బూత్ కార్యకర్తల సమ్మేళనం తదితర కార్యక్రమాల్లో కేంద్రమంత్రులు, జాతీయ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగడుతూ దేశ సమగ్రాభివృద్ధికి మోదీ ప్రభుత్వం పాటుపడుతున్న విధానాన్ని వివరించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని, విడుదల చేసిన నిధులను, మంజూరు చేసిన కేంద్ర సంస్థలను, రహదారులు, రైల్వేల అభివృద్ధికి తోడ్పాటును తదితర వివరాలను లెక్కలతో సహా వివరించారు. కేంద్రం ఇతోధికంగా నిధులు విడుదల చేస్తున్నా... రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతతో క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలను రూపొందించారు. అందుకనుగుణంగా బిజెపి కార్యకర్తల్లో విశ్వాసాన్ని నింపి, నూతనోత్సాహాన్ని అందించారు.

## ఏప్రిల్ 13న మల్కాజ్ గిరి నియోజకవర్గంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు పర్యటన



సామాజిక సమరసత లో భాగంగా ఏప్రిల్ 13 బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గంలో పర్యటించారు. బిజెపి మల్కాజ్‌గిరి పార్లమెంటరీ పదాధికారులతో సమావేశమై... నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై దిశనిర్దేశనం చేశారు. మధ్యహ్నాం జేబీఎస్ సమీపం లోని విజయానంద్ అనే దళిత కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు. సాయంత్రం కొంపల్లిలో జరిగిన ఓ గార్డెన్ లో నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిం చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మన్ కూడా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మురళీధర్ రావు సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరి గారు. కుటుంబ పాలనతో తెలంగాణ అభివృద్ధి సాధ్యం కాదన్నారు. మద్యం వ్యాపారానికి మరిగిన కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తాగుబోతు తెలంగాణ మారుస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. రోడ్లు, రైళ్లు, విద్యాలయాలు, కేంద్రసంస్థల విషయంలో రాష్ట్రానికి పెద్దపీట వేస్తున్న నరేంద్ర మోదీకి మద్దతివ్వాలన్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన నేపథ్యంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపినే ప్రజలు చూస్తున్నారని స్పష్టం చేశారు.

## ఏప్రిల్ 13న మెదక్ నియోజకవర్గంలో ఎంపీ డా॥ కె.హరిబాబు పర్యటన

సామాజిక సమరసత వారోత్స వాల్లో భాగంగా మెదక్ నియోజక వర్గంలో బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎంపీ డాక్టర్ హరిబాబు పర్యటించారు. నర్సాపూర్‌లోని దళితవాడలో సహపంక్తి భోజనం చేసి, గజ్వేల్‌లో కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల మనస్సును దోచుకుంటున్నాయన్నారు. అవన్నీ అర్హులైన లబ్ధిదారులందరికీ అందించగలితే వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. ఆ బాధ్యతను బూత్‌స్థాయి కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. వీధి వ్యాపారులకు ముద్ర పథకాన్ని తీసుకువచ్చి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చారన్నారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఎలాంటి డిపాజిట్ లేకుండా దేశంలో 2 కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లను అందించిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. పేదలు బిజెపి పక్షాన ఉన్నారని చెప్పడానికి ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలే నిదర్శనమన్నారు. ఈ పర్యటనలో హరిబాబుతో పాటు ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి ఇతర బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8న భువనగిరి నియోజకవర్గంలో కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ పర్యటన



సమాజిక సమరసత వారోత్సవాల్లో భాగంగా కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఏప్రిల్ 8న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు. కేంద్రమంత్రితో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహాస్వామిని దర్శించుకొని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాదగిరి గుట్ట బస్టాండ్‌లో నిర్వహించిన స్వచ్ఛ భారత్‌లో పాల్గొని పరిసరాలను శుభ్రపర్చారు. దగ్గరలోని దుకాణదారులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితువు పలికారు. అనంతరం భువనగిరిలోని తారకరామానగర్‌లో మేడి వెంకటేశ్ అనే దళిత కుటుంబంతో సహపంక్తి భోజనాలు చేశారు. పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక నేతలకు ఉపదేశమిచ్చి సాయంత్రం పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ... దేశంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభంజనమే వీస్తోందని అన్నారు. అదే క్రమంలో తెలంగాణలోనూ బిజెపి గెలుపు ఖాయమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎం అజెండాను అమలు చేస్తోందని.. అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధమైన మతపరమైన రిజర్వేషన్లతో ప్రజల మధ్య తగాదాలు పెట్టేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

## ఏప్రిల్ 13న వరంగల్ నియోజకవర్గంలో కేంద్రమంత్రి పోన్ రాధాకృష్ణన్ పర్యటన

సామాజిక సమరసత వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 13న వరంగల్ పార్లమెంట్ నియోజవకర్గంలో వివిధ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి పోన్ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. వరంగల్‌లో మేధావులతో సమావేశమైన కేంద్రమంత్రి మధ్యాహ్నాం వర్ధన్నపేట దళితవాడలో సహపంక్తి భోజనం చేశారు. వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని ఓ గార్డెన్‌లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సదస్సులో ప్రసంగించారు. రాష్ట్రంలో 2019లో జరిగే ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టాలని, ఆ దిశగా నేతలు, కార్యకర్తలు ముందుకు కదలాలని పోన్ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. దేశంలో ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా బిజెపిలో సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా ఎదగవచ్చన్నారు. ఇందుకు తానే నిదర్శనమన్నారు. మోదీ పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. మూడేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫథకాలను



వివరించేందుకు ఈ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్‌లో బిజెపి మద్దతు ఇచ్చిందన్నారు. దీన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి 2019లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మెజార్టీ స్థానాల్లో బిజెపి జెండాను ఎగురవేయాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి బూత్ స్థాయి నుంచి పని చేస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రజాదరణ కలిగిన మోదీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రమంత్రి పర్యటనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మన్‌తో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 13న కరీంనగర్ నియోజకవర్గంలో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా పర్యటన

సామాజిక సమరసత వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి పురుషోత్తం రూపాలా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. మేధావులతో సమావేశమై నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న తీరును వివరించి.. దేశ ప్రయోజనాల దృష్ట్యా వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి విజ్ఞప్తి చేశారు. అనంతరం నగరంలోని సుభాష్‌నగర్‌కు వెళ్లి దళిత కార్యకర్త ఎలుక రాజేశ్ ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా 300 ద్విచక్ర వాహనాలతో నగరంలోని తెలంగాణచౌక్ నుంచి అలుగనూరు వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం అలుగునూర్‌లోని ఓ గార్డెన్‌లో బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయా కార్యక్రమాల్లో మాట్లాడుతూ... గతంలో అందరి దగ్గర డబ్బులున్నా బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో నిధులు ఇళ్లలో మూలిగేవని.. మోదీ జన్‌ధన్ యోజనతో ఆ ఖాతాల్లో రూ.40 వేల కోట్లు జమై ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన కింద రూ.50 వేల కోట్లను వెచ్చించి దేశవ్యాప్తంగా 99 సాగునీటి ప్రాజెక్టులను 2022 నాటికి పూర్తి చేసి ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని కల్పించేందుకు ముందుకు సాగుతున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా పన్నులు ఎగ్గొడుతున్న వారిని దారిలో పెట్టేందుకే డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఈ పర్యటనలో కేంద్రమంత్రి రూపాలాతో పాటు బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



ప్రతి హిందువూ హిందూ దేశ చరిత్ర చదివి తీరాలి. - మహాత్మాగాంధీ

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. - శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

స్ఫూర్తి

# అట్టడుగు వర్గాల అభివృద్ధే పరమార్థం



• నానాజీ దేశ్‌ముఖ్

కోరికలు అపరిమితంగా ఉంటే ఏ వ్యవస్థలోనైనా సంతృప్తి ఉండదని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ నిశ్చితాభిప్రాయం. తరగిపోయే సహజ వనరులను అపరిమితంగా వినియోగించుకోవడం ఆత్మాహత్యా సదృశమని ఆయన భావించేవారు. ఆ వనరులను పునరుద్ధరించడం కుదరనందువల్ల వాటిని పరిమితంగా వాడుకోవాలి. ప్రకృతితో ఆటాడుకోవడం మహావిపత్తును ఆహ్వానించడమే. ఆర్థిక, రాజకీయ అధికారం ఒక వ్యక్తి చేతిలోనో, కొన్ని బృందాల చేతిలోనో, రాజ్యం చేతిలోనో కేంద్రీకృతం అయితే నియంతృత్వానికి దారి తీస్తుంది. అందుకని రాజకీయ, ఆర్థిక అంశాలలో వికేంద్రీకరణ ఉండాలని దీన్‌దయాళ్ చెప్పేవారు.

మనిషిని మర్చిపోయి, పాదార్థిక దృక్పథాన్ని అనుసరిస్తే, మానవ శ్రమను యాంత్రిక శ్రమతో పోల్చి చూస్తే యంత్రంతో పని చేయించే మనిషికన్నా యంత్రానికే ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. మనిషికి తోడ్పడడానికి బదులు యంత్రం ప్రత్యర్థిగా తయారవుతుంది. మనిషికే తిండి లేకుండా చేస్తుంది. మనిషి చేతిలో యంత్రం ఉన్నంత మేరకే యాంత్రీకరణ ఉండాలని దీన్‌దయాళ్ జీ చెప్పేవారు. మనిషి మీద యంత్రం ఆధిపత్యం చెలాయించడం అంటే ఆత్మ వినాశనమే అనేవారు. దీన్‌దయాళ్ జీ భారత ఆర్థిక సమస్యలను అధ్యయనం చేసి దేశంలోని వ్యవసాయం మీద ఆధారపడే చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఉండే ఆర్థిక విధానాన్ని సూచించారు. మానవ శ్రమ, యంత్రాలు కలిసి అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేలా ఉండాలని ఆయన సూచించారు. కొనుగోలు శక్తి పెరిగే వరకు యంత్రాల వాడకం పరిమితంగా ఉండాలి. చిన్న తరహా పరిశ్రమలలో ఉత్పత్తి చేయలేని వస్తువులకు మాత్రమే భారీ పరిశ్రమలకు అవకాశం ఇవ్వాలని దీన్‌దయాళ్ జీ అభిప్రాయపడే వారు. గ్రామీణులను సుదూర ప్రాంతంలోని పరిశ్రమలలో నియమిస్తే ఆహారోత్పత్తికి విఘాతం కలుగుతుంది. అవసరమైన సమయంలో పొలాల్లో పని చేసే వారు దొరకరు.

గ్రామీణుల ఉపాధి కల్పనకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. కష్టపడి పని చేసే కార్మికుడు, ఆరోగ్యంగా ఉండి పని చేయకుండా తినే మనిషి ఉండడం వల్ల ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. మనిషికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ, విద్య, ఆరోగ్యం అందుబాటులో ఉండవలసిందే. ప్రజలకు అవసరమైన వస్తువులు తయారు చేయడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. అదే సమయంలో అవసరాలు తీర్చగలిగేలా పరిశ్రమలను నెలకొల్పాలి. దేశ రక్షణకు కావాల్సిన సామగ్రి, పరికరాలు అందుబాటులో ఉండాల్సిందే.

ఆధునిక ప్రజాస్వామ్యం, సోషలిజం మూలాలు వర్గ ఘర్షణలో ఉన్నాయని దీన్‌దయాళ్ జీ భావించారు. ఈ రెండు విధానాల లక్ష్యం ఈ ఘర్షణ నివారించి సమైక్యతను ఏర్పాటు చేయడమే. కాని వర్గాల స్వరూపం మారుతూ ఉన్నందువల్ల ఘర్షణలు అంతం కావడం లేదు. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన అస్తిత్వం కోసం పోరాటం భావనే దీనికి మూలం. పశ్చిమ దేశాల తాత్వికతకు ఇదే పునాది. ఈ సిద్ధాంతం ఏకపక్షమైంది. భారత తత్వశాస్త్రం ఘర్షణల మీద ఆధారపడింది కాదు, సామరస్యం మీద ఆధారపడింది. ప్రకృతి, పురుషుడి మధ్య ఘర్షణ వల్ల సృష్టి జరగలేదు. సహకారం వల్ల సాధ్యమైంది. ఈ మౌలిక సూత్రాన్ని ఆమోదిస్తే సోషలిజం, ప్రజాస్వామ్యం ఈ ఘర్షణలు, అంతర్గత ఘర్షణ అన్న భావన నుంచి బయటపడగలవు. ప్రజాస్వామిక చర్చ అంటే ఒకరినొకరు మినహాయించుకోవడం కాదు. సత్యాన్వేషణకు కృషి చేయాలి. అందరి సంక్షేమం కోసం ప్రయత్నించాలి. అదేవిధంగా సోషలిజం రాజ్యవ్యవస్థ చుట్టే తిరగదు. రాజ్యం సమాజంలోని ఒక భాగం మాత్రమే.

మనుషులు సమాజ సేవ దృక్పథంతో ఉండాలి. రాజ్యం వ్యక్తులకు లేదా సమాజానికి యజమాని కాకూడదు. ఘర్షణల ఫలితంగా ఏర్పడిన ప్రజాస్వామ్య వ్యవస్థ పెట్టుబడిదారుడికి తావిచ్చింది. అతనికి డబ్బు మీద అపరిమితమైన ఆశ. మరోవైపు దోపిడీ మీద ద్వేషం ఆధారంగా అవతరించిన మార్క్సిజం రక్తపిపాస గల మనుషులకు తావిచ్చింది. ధర్మ, అర్థ, కామ, మోక్ష భావనలను అనుసరించే భారతీయ తత్వశాస్త్రం ఘర్షణలను నివారిస్తుంది. అందువల్ల ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని భారతీకరించాలి. భారతీయ జీవన దృక్పథం ఎవరినీ పని లేకుండా ఖాళీగా ఉంచదు. చరైవేతి, చరైవేతి భారతీయ సిద్ధాంతం చెప్పే మాట.

ఏదైనా మితిమీరి పోగేయడాన్ని ఉపనిషత్తులు తిరస్కరించాయి. ఆస్తి హక్కు కడుపు నింపుకోవడానికి మాత్రమే పరిమితం కావాలని, అంతకన్నా మించి కావాలనే వారిని దొంగలుగా భావించి శిక్షించాలని వ్యాసుడు స్పష్టంగా చెప్పాడు.

### ఆర్థికాభివృద్ధి పరీక్ష

ఆర్థికాభివృద్ధికి పరీక్ష అత్యున్నత స్థానంలో ఉన్నవారు కాదు. అట్టడుగున ఉన్న వారే. కనీస మానవహక్కులు లేని వారు కోట్లాది మంది ఉన్నారు. పరిపాలనాలోని నియమ నిబంధనలు, ప్రణాళికలు-విధానాలు, ఆలోచనలు, ఆచరణలు ఈ వర్గం ప్రజల మీద దృష్టి పెట్టవు. పైగా వీరిని అభివృద్ధికి ఆటంకంగా పరిగణిస్తాయి.

అట్టడుగు వర్గాల వారు, నిర్వేదంలో ఉన్న వారు, నిరక్షరాస్యులు, చాలినంత తిండి లేని వారిని మనం దేవుళ్లుగా పూజించాలి. మానవులుగా, సామాజికంగా ఇది మన బాధ్యత. వారిని విద్యావంతులను చేయడం ద్వారా వారికి మంచి ఆవాసాలు, రెండు పూటలా కడుపు నిండా తిండి, వారి పిల్లలకు, మహిళలకు జ్ఞానం ఇవ్వగలం. జీవితతత్వం చెప్పగలం. వారి కాళ్ల మీద వారు నిలబడేట్టు చేయగలం. ఉపాధి అవకాశాలు చూపించగలం. అప్పుడే వారిని సోదరులుగా భావించినట్టు లెక్క. స్వావలంబన, ఆత్మ గౌరవం లేకపోతే, అట్టడుగు వర్గాల్లో ఆశ చిగురింప చేయలేక పోతే మన జాతికి ఉన్న శక్తిని వినియోగించుకోలేం.

మన విశ్వాసానికి కేంద్రం, మన పూజా పునస్కారాల లక్ష్యం, మన ప్రయత్నాల మార్గం, మనం సాధించిన విజయాల కొలమానం నోరు లేనివారు, అనాథలు, దిక్కు లేని వారు సాధించే విజయాలే. అలాంటి వారిని పురుషార్థాలకు ప్రతీకగా మలిస్తే, వారికి జ్ఞానం కలిగించగలిగితే, ఆధ్యాత్మిక స్వభావాన్ని గుర్తించేట్టు చేస్తే, వారిని విశ్వం సేవకు వినియోగించగలిగితేనే ఏకాత్మత మానవతావాదం అన్న మన సిద్ధాంతానికి సార్థకత. తన స్వల్ప జీవితకాలంలోనే దీన్‌దయాళ్ జీ మనకు అమూల్యమైన నిక్షేపాలు ఇచ్చి వెళ్లారు. ఆయన నుంచి స్ఫూర్తి పొంది జీవితానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడమే ఇప్పుడు మనం చేయవలసిన పని. ■



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద

# కాలపరీక్షకు నిలచిన సిద్ధాంతం!

● శివరాం

మనుష్య నిర్మాణానికి ఒక ప్రక్రియ ఉన్నట్లే కార్యకర్త తనను తాను అత్యంత జాగరూకతతో ఆత్మపరిశీలన చేసుకుంటూ మంచి కార్యకర్తగా మలచుకోడానికి, కొనసాగడానికి కూడా ఒక ప్రక్రియ ఉంది. దాన్ని నిరంతరమూ దృష్టిలో ఉంచుకోవాలి. ఈ దేశం కొరకు సమస్త జీవితాన్ని సమర్పించిన కార్యకర్తలు, నాయకులు మనకు ఆదర్శ ప్రాయులు. మనం చేపట్టిన పని సఫలం కావాలి అంటే అటువంటి ఆదర్శ కార్యకర్తలను ఉదాహరణగా ముందుంచుకుని మనం మెలకువతో, సదవగాహనతో ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉండాలి.

### అచంచల ధ్యేయనిష్ఠ, హిమాలయమంత ఆదర్శం

గడచిన 75ఏళ్ళుగా తమ చెమట, రక్తం ఓడ్చి మన జాతీయ కార్యాన్ని వృద్ధిచేసిన వారిలో చాలా మంది ఒకరి వెనుక ఒకరు తెరమరుగు అయ్యారు. నేటి కార్యకర్తలమైన మనమీద మరింత బృహత్తర మైన బాధ్యత ఉంది. మనశక్తి పెరిగింది. కాని మారుతున్న సామాజిక వాతావరణంలో మన ముందున్న సవాళ్ళు కూడా అధికమయ్యాయి. అయినా, చింతపడవలసిన పనిలేదు. ఇది ఈశ్వరీయ కార్యమన్న విశ్వాసం మనలో ఉంటే ఎలాంటి వాతావరణంలోనయినా ఈ కార్యం సఫలమై తీరుతుంది. ప్రపంచంలో ఏ శక్తీ దీనిని తుడిచి పెట్టలేదు. స్వర్గీయ డాక్టర్జీ, గురూజీ, దీనదయాళ్ జీ వంటి అచంచల ధీరులు, హిమన్నగ సదృశులు మన ఆదర్శాలుగా మనముందు నిలచి ఉన్నారు.

దీనదయాళ్ జీ గురించి ఒక వృత్తాంతం జ్ఞప్తికి వస్తోంది. 1967లో మొదటి పర్యాయం జనసంఘ్ కార్యకర్తలు సంయుక్త విధాయకదళ్ మంత్రివర్గంలో చేరినప్పుడు మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక జనసంఘ్ నాయకుడు “మనవాళ్ళు ఇప్పుడు అధికార స్థానాల్లో కూర్చున్నారు. పదవీ ప్రాప్తి కారణంగా వీరిలో ఎవరైనా అవినీతి పరులై జనసంఘ్‌ను అధఃపతనం పాలు చేస్తే?” అని దీనదయాళ్ జీని అడిగారు. పండిట్‌జీ తడుము కోకుండా “అప్పుడు నేను జనసంఘ్‌ను విడిచి పెట్టి వేరే పార్టీని ప్రారంభిస్తాను.” అన్నారు. “మళ్ళీ అది కూడా భ్రష్టమైపోతే!”



“మళ్ళీ దానిని కూడా రద్దు చేసి మూడవ పార్టీ ప్రారంభిస్తాను.” అన్నారు. స్వయంగా తాను పెంచిపోషించిన పార్టీ భ్రష్టు పట్టి పోతే దానిపైన

“మీ కార్యపద్ధతిలో మార్పులు చేసుకోవాలి. లేకపోతే మీ ఆరెస్సెస్ కుప్పకూలి పోతుంది.” అన్నారు. వాళ్ళు చెప్పేదంతా విన్నాక గురూజీ ఒక్కనిమిషం స్తబ్ధులై ఉండిపోయారు. ఎదురుగా చూస్తూండి పోయారు. వారు ఏ వ్యక్తి వైపూ కాక దూరంగా ఎక్కడికో దృష్టి బరపుతూ ఉన్నట్లు అనిపించింది. తనను కూడా మరిచిపోయారేమో అనిపించింది. చివరికి వారి కంఠం నుండి మాటలు వెలు వడ్డాయి. “సరే. అంతా కుప్పకూలి పోయి నట్లయితే, నేను మళ్ళీ ఆది నుండీ ప్రారంభిస్తాను.”

ఏ మమకారమూ ఉంచని తత్త్వ నిష్ఠ ఇందులో కనిపిస్తోంది. అంతే కాక శ్రీగణేశాయ నమః అని పునఃప్రారంభిం చగల ధీమా కూడా గోచరిస్తోంది.

ఒకసారి పూ.గురూజీతో కొందరు “మీ కార్యపద్ధతిలో మార్పులు చేసుకోవాలి. లేకపోతే మీ ఆరెస్సెస్ కుప్పకూలి పోతుంది.” అన్నారు. వాళ్ళు చెప్పేదంతా విన్నాక గురూజీ ఒక్కనిమిషం స్తబ్ధులై ఉండిపోయారు. ఎదురుగా చూస్తూండి పోయారు. వారు ఏ వ్యక్తి వైపూ కాక దూరంగా ఎక్కడికో దృష్టి బరపుతూ ఉన్నట్లు అనిపించింది. తనను కూడా మరిచిపోయారేమో అనిపించింది. చివరికి వారి కంఠం నుండి మాటలు వెలు వడ్డాయి. “సరే. అంతా కుప్పకూలి పోయి నట్లయితే, నేను మళ్ళీ ఆది నుండీ ప్రారంభిస్తాను.” అన్నారు. ఈ భావన ఆత్మ విశ్వాసం కేవలం వ్యక్తిగత స్థాయికి చెందినవి కావు. తన సిద్ధాంతాల పట్ల, జీవన మూల్యాల పట్ల, కార్యపద్ధతి పట్ల, వ్యవహార సూత్రాల పట్ల గల దృఢ విశ్వాసానికి ఇవి నిదర్శనం.

నిజానికి ఇంత శక్తిలేని కాలంలో కూడా ఎవరూ ఇది చింతించ వలసిన విషయం అనలేదు. ఆ సమయంలో కూడా తమ ఊపులో తాము పని చేసే మానసిక స్థితి మన కార్యకర్తలలో ఉండడం మన సిద్ధాంత విశిష్టత. సమాజంలోని విభిన్న వర్గాలు, రాజకీయ శక్తులు, ఇతర విరోధ దృక్పథాలు ప్రదర్శించిన ఉదాసీనత, అవహేళన, శతృత్వాలను అధిగమించి విస్తారమైన జనాదరణ మనకు లభిస్తోంది. ఇప్పుడు మన పని ఎవరూ ఆలోచించవలసిన విషయం కాదు. విలియం బార్స్‌లీ అనే రచయిత ఓ పుస్తకంలో పారిస్‌లో జరిగిన ఒక ప్రఖ్యా చిత్రకళా ప్రదర్శన తాలూకు అనుభవాన్ని వర్ణించాడు. ఆ ప్రదర్శనలో కొన్ని అద్భుతమైన, అమూల్యమైన, కాలాతీత సౌందర్య నిలయాలైన కళారూపాల నమూనాలున్నాయి. వాటిని సృష్టించిన కళాకారుల ప్రతిభా విశేషాలు జగద్విఖ్యాతమైనవి. ఆ ప్రదర్శనను చూడ్డానికి ఓ పెద్ద సంశయాత్మకుడైన సమీక్షకుడు విచ్చేశాడు. ఒక సేవకుడు అతనికి ప్రదర్శన అంతా చూపిస్తున్నాడు. అంతా చూసి ఆ సమీక్షకుడు “ఈ కళాకృతులలో నాకు అచ్చమైన ప్రతిభ ఏదీ కనిపించడం లేదు. వీటికి పెద్ద విలువ ఇవ్వడానికి నేను సిద్ధంగా లేను.” అన్నాడు. అప్పుడు అతనితో ఉన్న సేవకుడు వినయపూర్వకంగా “అయ్యా! ఈ మహత్తర కళాఖండాలు కాల పరీక్షకు నిలచినవే గాని, ఇంకా పరీక్ష దశలో ఉన్నవి కావు. ప్రస్తుత పరీక్ష వాటిని చూసే వారి రసికతే!” అన్నాడు. అలాగే ఇప్పుడు పరీక్షించబడుతున్నది కాల పరీక్షకు నిలచిన మన సిద్ధాంతం కాదు, దాన్ని గురించి మాట్లాడుతున్నవారి విజ్ఞతే!

**ఆధారం కార్యకర్త, దత్తోపంత్‌ఠేంగ్డే**




# గెలిస్తే సంబరం.. ఓడితే తిట్ల దండకం...

● సూర్య ప్రకాశ్, ప్రసార భారతి ఛైర్మన్

ఎన్నికల్లో తాము గెలిస్తే విస్తృత ప్రజానీకం మద్దతు కారణమని, ప్రత్యర్థి విజయం సాధిస్తే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎమ్‌లు) మోసం చేశాయని ఆరోపించడం పరిపాటిగా మారుతున్న కాలమిది. ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి చోట్ల బిజెపి అప్రతిహత విజయాలు నమోదు చేసుకున్న నేపథ్యంలో.. బహుజన్ సమాజ్ పార్టీ నాయకురాలు మాయావతి, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సారథి అరవింద్ కేజ్రీవాల్‌లు ఈవీఎమ్‌ల విశ్వసనీయతపై ప్రశ్నలు సంధించారు. దాంతో ఓటు నమోదు యంత్రాల్లోని సాంకేతిక అంశాలను తారుమారు చేసి ఫలితాలను మార్చే అవకాశాలపై మళ్ళీ చర్చ మొదలైంది. నిజానికి ఈ సందేహాలు, ఆరోపణలు ఇవ్వాళ మొదలైనవి కావు. ఈవీఎమ్‌ల ప్రామాణికతపై గడచిన పదేళ్ల కాలంలో బిజెపి సహా అనేక రాజకీయ పక్షాలు ప్రశ్నలు లేవనెత్తాయి. కానీ, కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాల కారణంగా ఈవీఎమ్‌ల వ్యతిరేక వాదనలు క్రమంగా నీరుగారుతున్నాయి. దేశవ్యాప్తంగా జరిగిన అనేక జాతీయ స్థాయి ఎన్నికల్లో ఈ యంత్రాలను విరివిగా ఉపయోగించారు. దాదాపు అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎమ్‌ల పనితీరు దోష రహితమనే తేలింది. మరోవంక వీటిని ఉపయోగించడం మొదలుపెట్టాక ఎన్నికల అక్రమాలకు దాదాపుగా తెరపడింది. పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకుని విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేసుకునే దుస్సంప్రదాయాలు కాలగర్భంలో కలిసి పోయాయి. ఈవీఎమ్‌ల వాడకాన్ని సవాలు చేస్తూ వివిధ సందర్భాల్లో కొన్ని వర్గాలు కోర్టులకు ఎక్కాయి. అయితే న్యాయస్థానాలన్నీ ఈ యంత్రాల వాడకం పట్ల సానుకూలంగానే తీర్పులు వినిపించడం గమనార్హం. తిరిగి ఒకప్పటి కాగితపు బ్యాలెట్ వ్యవస్థకు మరలేందుకు కోర్టులేవీ సుముఖతను వ్యక్తం చేయలేదు. అయితే వేసిన ఓటు నిర్దిష్టంగా నమోదు అయిందన్న విషయాన్ని నిర్ధారించే కాగితపు రసీదును ప్రతి ఓటరుకూ అందిస్తే వివాదాలు సద్దుమణుగుతాయని అనేక సందర్భాల్లో కోర్టులు అభిప్రాయపడ్డాయి. ఎన్నికల సంఘం సైతం ఓటు నిర్ధారణ రసీదుల వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు గడచిన కొన్నేళ్లుగా గట్టి ప్రయత్నాలు చేస్తోంది.

## అక్రమాలకు అడ్డుకట్ట

ఓటింగ్ యంత్రాలను తారుమారు చేయవచ్చా అన్న సాంకేతిక చర్చను కాస్త పక్కనపెట్టి.. వాటిచుట్టూ పరిభ్రమిస్తున్న రాజకీయాలను పరిశీలిస్తే ఆసక్తికర అంశాలు బయటపడతాయి. 2015 ఫిబ్రవరిలో జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కళ్లు చెదిరే విజయం సాధించింది. మొత్తం 70 సీట్లకుగాను 67 స్థానాలు 'ఆప్' ఖాతాలోకి వెళ్లాయి. మిగిలిన మూడు సీట్లను బిజెపి దక్కించుకుంది. మొత్తంగా 54.34 శాతం ఓట్లు పొందిన కేజ్రీవాల్ పార్టీ 95.71 శాతం సీట్లు గెలుచుకోగలిగింది. ఇక 32.19 శాతం ఓట్లు సాధించిన బిజెపి నాలుగు శాతం సీట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఓట్ల శాతానికి, సాధించిన సీట్లకూ మధ్య ఈ స్థాయిలో అగాధం కనిపించడం చాలా అరుదైన విషయం. ఆ ఫలితంపై ఏదో స్థాయిలో నిరసన వ్యక్త పరచేందుకు బిజెపికి అవకాశం ఉంది. కానీ ఆ పార్టీ ఢిల్లీ ఫలితాలపై ఎలాంటి సందేహాలూ వ్యక్తం చేయలేదు! ఆమ్ ఆద్మీ పార్టీ గురించి ఇక చెప్పనే అవసరం లేదు. అది సంపూర్ణ సంబరాల్లో మునిగిపోయింది. గెలిచిన పార్టీ ఉత్సవాలు జరుపుకోవడం తప్పుకాదు. అయితే గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, ఓడినప్పుడు మాత్రం ఈవీఎమ్‌లను తిట్టిపోసే ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు!

**ఈవీఎమ్‌ల వ్యతిరేక వాదనలు క్రమంగా నీరుగారుతున్నాయి. దేశవ్యాప్తంగా జరిగిన అనేక జాతీయ స్థాయి ఎన్నికల్లో ఈ యంత్రాలను విరివిగా ఉపయోగించారు. దాదాపు అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎమ్‌ల పనితీరు దోషరహితమనే తేలింది. మరోవంక వీటిని ఉపయోగించడం మొదలుపెట్టాక ఎన్నికల అక్రమాలకు దాదాపుగా తెరపడింది. పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకుని విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేసుకునే దుస్సంప్రదాయాలు కాలగర్భంలో కలిసి పోయాయి.**

ఎనిమిదో దశకంలో ఎన్నికల అక్రమాలకు అడ్డూ ఆపూ ఉండేది కాదు. పోలింగ్ కేంద్రాల ఆక్రమణ, బ్యాలెట్ బాక్సుల అపహరణ, నమోదైన ఓట్లను చింపివేయడం, మితిమీరిన హింస వంటివి భారతీయ ఎన్నికల వ్యవస్థకు తీరని కళంకం తెచ్చాయి. ఆ నేపథ్యంలో ఓటింగ్ వ్యవస్థను మరింత సమర్థంగా, లోపరహితంగా తీర్చిదిద్దేందుకు ఎన్నికల సంఘం కొత్త మార్గాలు అన్వేషించింది. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా ఎస్.ఎల్.షక్దర్‌బీ ఈసీ కార్యదర్శిగా కె.గణేశన్‌లు ఉన్న కాలంలో మొట్ట మొదటిసారిగా ఈవీఎమ్‌ల మాట వినిపించింది. ఓట్ల నమోదుకు యంత్రాల వినియోగాన్ని ఎన్నికల చట్టాలు అనుమతించనప్పటికీ.. ప్రయోగాత్మక ప్రాతిపదికన వాటిని ప్రవేశపెట్టేందుకు ఎలెక్షన్ కమిషన్ చొరవగా ముందుకు వచ్చింది. కేరళలోని పరూర్ శాసనసభ నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 1982లో ఈవీఎమ్‌లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. 1951నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయడం ద్వారా 1989లో ఈవీఎమ్‌ల వినియోగంపై ఉన్న చట్టపరమైన అడ్డంకులను తొలగించారు. ఆ సవరణతోపాటే 61-ఎ నిబంధన తీసుకువచ్చారు. ఓట్ల నమోదు క్రమంలో యంత్రాల వినియోగం గురించి ఈ నిబంధనలో చర్చించారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎమ్‌ల దురుపయోగంపై ఆరోపణలు, విమర్శలు మొదలయ్యాక ఎలెక్షన్ కమిషన్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఓటు నమోదును నిర్ధారించే రసీదుల జారీకి ఎన్నికల సంఘం 2010లో సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఆ మేరకు పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళి ఓటు నమోదు చేసినవారికి రసీదులనూ ఇవ్వాల్సి ఉంటుంది. సాంకేతిక మతలబుల కారణంగా తాము వేసిన ఓటు మరొకరికి వెళ్ళలేదన్న స్పష్టత ఓటర్లకూ చాలా అవసరం. ఓటువేసిన ప్రతి ఒక్కరికీ

ధ్రువీకృత రసీదు జారీ చేయడం కీలకం. దీనివల్ల ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా వన్నెలీనుతుంది. ఒకవేళ ఏదైనా జరగరానిది జరిగి ఓట్ల లెక్కింపు రోజున ఈవీఎమ్‌లు మొరాయించినా లేదా లెక్కింపులో తేడాలు వచ్చినా.. ఈ రసీదులు అద్భుతంగా అక్కరకు వస్తాయి. ఇందుకోసం ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఈవీఎమ్‌కు అనుసంధానంగా ఓ ముద్రణ యంత్రాన్నీ అమర్చాల్సి ఉంటుంది. ఓటు నమోదు చేశాక తాను వేసిన ఓటు ఎవరికి పడిందన్న విషయం ఏడు సెకెన్లపాటు అక్కడే అమర్చిన పారదర్శక తెరపై కనిపిస్తుంది. ఆ తరవాత సంబంధిత రసీదూ ముద్రణ యంత్రంలోంచి బయటకు వస్తుంది. ఈ విధానాన్ని మొట్టమొదటిసారిగా 2013లో నాగాలాండ్‌లో జరిగిన ఉప ఎన్నికలో ఎన్నికల సంఘం ఉపయోగించింది.

## కోర్టుల సమర్థన


గడచిన కొన్నేళ్లుగా ఈవీఎమ్‌ల వినియోగాన్ని సవాలు చేస్తూ వివిధ రాష్ట్రాల హైకోర్టుల్లోనూ, సర్వోన్నత న్యాయస్థానంలోనూ కేసులు పడుతునే ఉన్నాయి. అయితే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తారుమారు చేసే అవకాశం ఉందన్న వాదనను న్యాయస్థానాలు ఏ సందర్భంలోనూ అంగీకరించలేదు. పైపెచ్చు ఈవీఎమ్‌ల వినియోగానికి పూర్తి ఆమోదం తెలుపుతూ అనేక రాష్ట్రాల హైకోర్టులు పచ్చజెండా ఊపాయి. ‘ఈవీఎమ్‌ల ప్రవేశం గొప్ప విజయం... జాతికి గర్వకారణం’ అని కర్ణాటక హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ యంత్రాలను తారుమారు చేసే అవకాశం లేనేలేదని మద్రాసు హైకోర్టు తేల్చిచెప్పింది. వ్యక్తిగతంగా అందరూ ఉపయోగించే కంప్యూటర్లతో ఈవీఎమ్‌లను పోల్చరాదని స్పష్టంచేసిన మద్రాసు హైకోర్టు.. కంప్యూటర్లలో వినియోగించే ప్రోగ్రాములతో ఈవీఎమ్‌లకు సంబంధమే లేదని నొక్కి వక్కాణించింది. అన్ని రాజకీయ పక్షాలనూ సంప్రదించి ‘ఓటు నిర్ధారణ రసీదు’ జారీ పద్ధతిని సాధ్యమైనంత సత్వరం ప్రవేశపెట్టాలని, దాంతో అన్ని వివాదాలకూ చరమగీతం పాడవచ్చునని దిల్లీ హైకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది. సర్వోన్నత న్యాయస్థానమూ ఇదే మాదిరి అభిప్రాయం వ్యక్తం చేసింది. దశలవారీగా ‘ఓటు నిర్ధారణ రసీదు’ కార్యక్రమం ప్రవేశపెట్టాలని ఎలెక్షన్ కమిషన్‌కు సూచించిన సుప్రీంకోర్టు.. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2019 సార్వత్రిక ఎన్నికల నాటికి ప్రతి ఓటరుకూ రసీదు ఇచ్చే పద్ధతిని అమలులోకి తీసుకువచ్చేందుకు ఎన్నికల సంఘం గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టింది. అందుకోసం రూ.3,174కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ప్రభుత్వం నిధులు అందిస్తే గనుక తాము 30 నెలల్లోగా రసీదు ముద్రణ యంత్రాలు సమకూర్చుకుంటామని ఎలెక్షన్ కమిషన్ ఆ మధ్య సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఇటీవల అయిదు రాష్ట్రాలకు నిర్వహించిన శాసనసభ ఎన్నికల పోలింగ్ చివరి దశలో ఎలెక్షన్ కమిషన్ 52,000 యంత్రాలను ఓటర్లకు అందుబాటులోకి తీసుకువచ్చింది. గోవా అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 40 శాసనసభ స్థానాల్లోనూ ఈ విధానాన్ని అమలు చేశారు. ఈవీఎమ్‌ల నిర్దిష్టతపై న్యాయస్థానాలు నొక్కి వక్కాణిస్తున్నాయి. మరోవంక ఎన్నికల సంఘం సానుకూలంగా వ్యవహరిస్తూ ఓటు నిర్ధారణ రసీదు విధానాన్ని క్రమక్రమంగా దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకువచ్చేందుకు చెప్పుకోదగ్గ ప్రయత్నాలే చేస్తోంది. ఇప్పటికైనా ఈవీఎమ్‌లు మంచివా, కాదా అన్న ప్రాథమిక చర్చకు ముగింపు పలకాలి! ధ్రువీకృత రసీదుల ఆగమనం అనంతరం అనుమానాలు, అపోహలను పక్కనపెట్టి ఈవీఎమ్‌లను సంపూర్ణంగా ఆమోదించాల్సిన అవసరం ఉంది. కాగితపు బ్యాలెట్ల కాలంలో ఎన్నికల ప్రక్రియను భ్రష్టుపట్టించిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. మళ్ళీ ఆ చీకటి జమానాకు దేశాన్ని తీసుకువెళ్ళే ఏ ప్రయత్నమైనా ఖండనార్హమే! ■



**గడచిన కొన్నేళ్లుగా ఈవీఎమ్‌ల వినియోగాన్ని సవాలు చేస్తూ వివిధ రాష్ట్రాల హైకోర్టుల్లోనూ, సర్వోన్నత న్యాయస్థానంలోనూ కేసులు పడుతునే ఉన్నాయి. అయితే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తారుమారు చేసే అవకాశం ఉందన్న వాదనను న్యాయస్థానాలు ఏ సందర్భంలోనూ అంగీకరించలేదు. పైపెచ్చు ఈవీఎమ్‌ల వినియోగానికి పూర్తి ఆమోదం తెలుపుతూ అనేక రాష్ట్రాల హైకోర్టులు పచ్చజెండా ఊపాయి.**



తాళ్లపెల్లి భూనిర్వాసితులకు పరిహారం కోసం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ వద్ద బిజెపి నేతలు ధర్నా చేపట్టారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మున్నారాజ్ సిసోడియా తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.



ముఖాముఖి

# పనితీరుతోనే ప్రజల మనసులు గెలుచుకుంటాం..!

పాంచజన్య, ఆర్గనైజర్ పత్రికలతో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాష్ట్ర ప్రజల చారిత్రాత్మక తీర్పు, తమ ప్రభుత్వ ప్రాధాన్యాలు, పాలనా లక్ష్యాలు తదితర అంశాల గురించి మాట్లాడారు. ఆ ఇంటర్వ్యూలలోని ముఖ్యాంశాలను ఇక్కడ ఇస్తున్నాం.

**ప్ర: ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి భారీ మెజారిటీ కట్టబెడుతూ ఉత్తర ప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పును మీరెలా పరిగణిస్తున్నారు?**

**జ:** 2012లో బిజెపి పరిస్థితి ఏమిటో అందరికీ తెలుసు. కాని 2014లో పరిస్థితి మారిపోయింది. యువత గాని, రైతులు గాని, పేదలు గాని... ఒక్క యుపిలోనే కాదు, దేశంలోనే అన్నివర్గాల ప్రజలు నరేంద్ర మోదీలో ఒక ఆశాదీపాన్ని చూశారు. బిజెపికి వెల్లువెత్తిన ఆ మద్దతును ఓట్లుగా మార్చుకోవడం ఒక పెద్ద సవాలుగా నిలిచింది. అప్పుడు పార్టీ అమిత్ షాకు ఆ బాధ్యతను అప్పగించింది. తొలిసారి పార్టీ ఇంచార్జి, ప్రధాన కార్యదర్శి అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడటం మొదలుపెట్టారు. ఈ కారణంగానే రాష్ట్రంలోని మొత్తం 80 లోక్‌సభ స్థానాలకు 73 స్థానాల్లో బిజెపి విజయం సాధించింది. ప్రతికూల పరిస్థితులను అధిగమించిన మేము 2017 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆ విజయం పునరావృతమవుతుందనే దృఢ నమ్మకంతోనే ఉన్నాం. నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు పార్టీ ఇచ్చిన హామీలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేసింది. స్వాతంత్ర్యానంతర కాలంలో రాష్ట్రంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. దీనికితోడు పార్టీ శ్రేణులు కూడా ఇనుమడించిన ఉత్సాహంతో బిజెపి విజయం కోసం శ్రమించారు. వీటన్నిటి ఫలితమే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం.

**ప్ర: కానీ మీరు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడంపై మీడియా చాలా గొడవ చేసింది? దానిపై మీ అభిప్రాయం?**

**జ:** చూడండి, భారత్ వృద్ధి చెందడం, నిమ్నవర్గాల వారు బాగుపడటం చూడలేని వారు ఎప్పుడూ ఏదో గొడవ చేస్తూనే ఉంటారు. ప్రజలు భారీ మెజారిటీతో మాకు ఇచ్చిన అధికారం మా భుజాల మీద మహత్తరమైన బాధ్యతలను మోపింది. సమాజంలోని


**ప్ర: మీరు చేసే ప్రతి పనిని, తీసుకునే ప్రతి నిర్ణయాన్ని మీడియా సునిశితంగా పరిశీలించడం గురించి మీరేమనుకుంటున్నారు?**

జ: నా గురించి చాలా అపోహలు సృష్టిస్తున్నారు. నేను కాషాయ వస్త్రాలను ధరించడాన్ని కూడా తప్పుపడుతున్నారు. దేశంలో కాషాయం అంటే పడని వాళ్ళు చాలామంది ఉన్నారు. లౌకికవాదం పేరుమీద దేశ సంప్రదాయాలను, సంస్కృతిని అవమానించే వీళ్ళంతా ఇప్పుడు భయపడుతున్నారు. అటువంటి వాళ్ళు ప్రతికూల వ్యాఖ్యలు చేయడం సహజమే. కాని మేము వారిని పట్టించుకోం. మా పనితోనే వారికి సమాధానం చెబుతాం. మా పనితీరు ద్వారా అన్నివర్గాల ప్రజల మనసులను గెలుచుకుంటాం. సంతోషం, సౌభాగ్యాల కొత్త శకానికి తెరతీస్తాం.


అన్నివర్గాలకు మేలుచేసే నరేంద్ర మోదీజి పథకాలను యుపిలో అమలు చేస్తాం.

**ప్ర: మీరు చేసే ప్రతి పనిని, తీసుకునే ప్రతి నిర్ణయాన్ని మీడియా సునిశితంగా పరిశీలించడం గురించి మీరేమనుకుంటున్నారు?**

**జ:** నా గురించి చాలా అపోహలు సృష్టిస్తున్నారు. నేను కాషాయ వస్త్రాలను ధరించడాన్ని కూడా తప్పుపడుతున్నారు. దేశంలో కాషాయం అంటే పడని వాళ్ళు చాలామంది ఉన్నారు. లౌకికవాదం పేరుమీద దేశ సంప్రదాయాలను, సంస్కృతిని అవమానించే వీళ్ళంతా ఇప్పుడు భయపడుతున్నారు. అటువంటి వాళ్ళు ప్రతికూల వ్యాఖ్యలు చేయడం సహజమే. కాని మేము వారిని పట్టించుకోం. మా పనితోనే వారికి సమాధానం చెబుతాం. మా పనితీరు ద్వారా అన్నివర్గాల ప్రజల మనసులను గెలుచుకుంటాం. సంతోషం, సౌభాగ్యాల కొత్త శకానికి తెరతీస్తాం.

**ప్ర: పరిపాలనలో మీ ప్రాధాన్యాలేమిటి?**

**జ:** గత 15ఏళ్లలో రాష్ట్రంలో ఏమి జరిగిందో ఒక్కసారి సమగ్రంగా పరిశీలించమని నా మంత్రివర్గ సభ్యులకు చెప్పాను. అధికారమంటే మాకు సరదా లేదా జల్సా వ్యవహారం కాదు. ప్రతిష్ఠాత్మకమైన పదవుల కోసం, స్థానాల కోసం మేము రాజకీయాల్లోకి రాలేదు. ప్రస్తుత కాలంలో మన ప్రధాన ధర్మం 'రాష్ట్రీయ (జాతి) ధర్మ'మని మహర్షి అరబిందో ఒక విలువైన మాట చెప్పారు. కనుక దేశాన్ని కాపాడటం మనధర్మాల్లో ప్రధానమైనది. ఇది మానవాళి ప్రధాన కర్తవ్యం. యుపిలో మేము అవినీతికి తావులేని పాలన అందిస్తాం, గూండా పాలనను అంతమొందిస్తాం. ఇప్పటికే దీనికోసం ప్రణాళికలు రచించాం. రాబోయే కొన్ని నెలల్లో ఫలితాలను మీరే చూస్తారు. రాష్ట్రం నుంచి ప్రజలు వలసపోకుండా కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తాం. మేము మంత్రివర్గంలో ఈ అంశాన్ని చర్చించగానే అనేకమంది పారిశ్రామికులు దానిపై ఆసక్తి కనబరచడం ప్రారంభించారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడిదారులను ఆహ్వానించి వారికి భద్రత కల్పిస్తాం. పారిశ్రామిక అనుమతులకు సింగిల్ విండో విధానాన్ని ప్రారంభించి, రాష్ట్రంలోని పరిశ్రమల్లో 90 శాతం మంది కార్మికులు స్థానికులే అయి ఉండేటట్టు చూస్తాం.

**ప్ర: మాంసం వ్యాపారులపై మీరు అనుసరిస్తున్న కఠిన వైఖరి అశాంతి సృష్టిస్తుందా?**



అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరన్

**జ:** నేను వ్యక్తిగతంగా ఏమీ చేయడం లేదు. జాతీయ పర్యావరణ ట్రిబ్యునల్ (ఎన్ జిటి), సుప్రీం కోర్టు అక్రమ పశువధ శాలల గురించి తీవ్రమైన వ్యాఖ్యలు చేసి, వాటిపై చర్యలు తీసుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాయి. మేము చేసిందల్లా ఆ ఆదేశాలను అమలు చేయడమే. అక్రమాన్ని సక్రమం అని చెప్పలేం కదా. లైసెన్స్ కలిగి, నిబంధనల ప్రకారం వ్యాపారం చేసే వాళ్ళ జోలికి వెళ్ళవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. చట్టబద్ధంగా నడచుకునే వధ్యశాలలకు, వ్యాపారులకు ఎటువంటి వేధింపులు ఉండవని నేను హామీ ఇస్తున్నాను. అదీకాక, ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకోవడాన్ని సహించేది లేదు.

**ప్ర: ప్రభుత్వంలో అవినీతిపై ఎలా పోరాడు దామనుకుంటున్నారు? దానికేదైనా కార్యక్రమం లేదా ప్రణాళిక లాంటివి ఉన్నాయా?**

**జ:** మేము అవినీతి లేని పాలన అందించాలనుకుంటున్నామని అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులకు, కార్యదర్శులకు స్పష్టం చేశాం. వారి అనుభవాన్ని ఇందుకు వాడుకోదలచుకున్నాం. జూన్ 15 నాటికి రాష్ట్రంలోని రోడ్లన్నిటి మీదా గుంటలు పూడ్చి బాగుచేయాలని అధికారులను ఆదేశించాం. ఇంత భారీ కార్యక్రమాన్ని చేపట్టడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి.

**ప్ర: రామజన్మ భూమి అంశం మళ్ళీ వార్తల్లోకి వచ్చింది. దానిపై చర్చలు జరగాలన్న సూచనపై మీ అభిప్రాయం ఏమిటి?**

**జ:** సుప్రీం కోర్టు సూచనను నేను హర్షిస్తున్నాను. ఈ వివాదంలో ప్రభుత్వానికి సంబంధం లేదు గనుక, వివాదంతో సంబంధం ఉన్న రెండు పక్షాలు పరస్పరం చర్చించుకుని ఒక ఒప్పందానికి రావాలి. ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం కావాలన్నా అందించ డానికి సిద్ధంగా ఉన్నాం. రెండు పక్షాలూ చర్చలను సంప్రదింపులు పునరుద్ధరించి వివాదాన్ని పరిష్కరించాలని ప్రభుత్వం తరఫున మేము కోరుతున్నాం.

**ప్ర: రాష్ట్రంలో ఇంతకుముందు వందలాది మతకల్లోలాలు జరిగాయి. దీనికి కారణం అధికారుల వైఫల్యమా లేక మరేదైనా ఉందా?**

**జ:** మునుపటి ప్రభుత్వ ఆలోచనా ధోరణే దీనికి కారణం. ప్రభుత్వం అనర్హుల చేతుల్లో ఉంది. ప్రభుత్వమే మతకల్లోలాలకు పాల్పడేవారిని కాపాడితే, సత్కారాలు చేస్తే వారు మరింత బరితెగిస్తారు. నేరగాళ్ళ పట్ల కఠినంగా ఉండవలసిందిగా అధికారులకు స్పష్టం చేశాం. ఈ విషయంలో ఎటువంటి వివక్షకు తావుండదు. దీనిపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా బాధ్యులైన అధికారులపై చర్య తీసుకుంటాం.

**ప్ర: పాలనా యంత్రాంగానికి మీరిచ్చే సందేశం ఏమిటి?**

**జ:** మేము సుపరిపాలన అందించాలి. అవినీతికి, గూండాయిజానికి తావులేని పాలన అందించడం మా లక్ష్యం. ఈ దిశలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మేము అత్యంత ముఖ్యమైనవిగా పరిగణిస్తాం.

**ప్ర: మీ పాలన దూకుడుగా మొదలైంది. చకచకా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. ఇదే ఊపు ముమ్ముందు కూడా కొనసాగుతుందా?**

**జ:** ఇదే వేగం కొనసాగుతుంది. ప్రజలు మాకు భారీ మెజారిటీతో అధికారం అప్పగించారు. గత 15 ఏళ్లుగా రాష్ట్రంలో పాతుకుపోయిన కులతత్వ, సంతుష్టీకరణ రాజకీయాలను వదుల్చుకుని కొత్త పని సంస్కృతిని ప్రవేశపెట్టడం ద్వారా మేము వారి ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉంది. గత 15 ఏళ్లలో రాష్ట్రంలో పాలన కుప్పకూలి పోయింది. పని సంస్కృతి మంటగలిసి పోయింది. వ్యవస్థను గాడిలో పెట్టడం మా తక్షణ ప్రాధాన్యం.

**ప్ర: పంట రుణాలను రద్దు చేశారు. దీనివల్ల ఇప్పటికే సంక్షోభంలో రాష్ట్రంపై మరింత ఆర్థిక భారం పడుతుంది కదా..?**

**జ:** మనం రైతుల సంక్షేమాన్ని ముందు చూడాలి, అలాగే ద్రవ్యలోటును కట్టడి చేయాలి. రుణాల రద్దుకు కేంద్రం నిధులు ఇవ్వదు. పంట రుణాల మాఫీకి రూ.36 వేల కోట్లు ఖర్చవుతుంది. బకాయిలు రూ.4 వేల కోట్లు కూడా కలుపుకొంటే మొత్తం భారం రూ.40 వేల కోట్లు అవుతుంది. రూ.8 వేల నుంచి రూ.10 వేల కోట్ల వృథా వ్యయాలను తగ్గించడం ద్వారా, మరిన్ని వనరులను సమీకరించడం ద్వారా దీన్ని భర్తీ చేయాలను కుంటున్నాం. నాలుగైదు వాయిదాలలో బ్యాంకులకు డబ్బులు చెల్లించాలనుకుం టున్నాం. రైతుల కోసం మేము తీసుకుంటున్న చర్య ఇది ఒక్కటే కాదు, చత్తీస్‌ఘడ్ తరహాలో ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయాల నుకుంటున్నాం. అది చిన్న రాష్ట్రమే అయినా ప్రతి ఏటా 69 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తుంది. మేము గత ఏడాది కేవలం 5 నుంచి 8 లక్షల టన్నుల గోధుమలను మాత్రమే సేకరించగలిగాం. రైతుల నుంచి నేరుగా గోధుమలను సేకరించడానికి మేము 5 వేల కేంద్రాలను ప్రారంభించాం. దీనివల్ల దళారీల నుంచి రైతులను కాపాడినట్టు అవుతుంది. గోధుమ సేకరణ ధరను క్వింటాలుకు రూ.1,625గా నిర్ణయించి లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీల కింద అదనంగా రూ.10 చెల్లిస్తున్నాం. గత ఏడాది రైతులు క్వింటాలు గోధుమను రూ.900-1000 కి తెగనమ్ము కోవలసి వచ్చింది. ■



బీసీ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినందుకు కృతజ్ఞతగా బిజెపి ఓబీసీ మోర్చా ఏప్రిల్ 10న బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనందిస్తూ సభ నిర్వహించింది. ఈ సభలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిజెపి, ఓబీసీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనమాట



# రాజుకొంటున్న మత రిజర్వేషన్ల రాజకీయం




శివకేశవ్ అముక
సీనియర్ జర్నలిస్టు


భారత రాజ్యాంగం ఆర్టికల్ 17, 18 ప్రకారం దళిత-గిరిజనుల విద్యా-ఉద్యోగ-ఆర్థిక- సామాజిక-రాజకీయ అసమానతలను దూరం చేయడం, అంటరానితనాన్ని అరికట్టడమే లక్ష్యంగా రిజర్వేషన్లను చట్టబద్ధం చేశారు. లక్షిత గడువుతో, పునఃసమీక్షలకు అనువుగా చట్టాన్ని రూపొందించారు రాజ్యాంగ నిపుణులు. ప్రతి పదేళ్లకోసారి సమీక్షించి అవసరమైతే రిజర్వేషన్లు ఉపసంహరించే విధంగా ఆర్టికల్ 17లో ఉపప్రాదికారాలలో పేర్కొన్నారు. కాలక్రమంలో రిజర్వేషన్ల వ్యవహారం రాజకీయ రంగు పులుముకొందని చాలామంది రాజ్యాంగ-న్యాయ నిపుణులు ఇప్పటికే కుండబద్దలు కొట్టారు. ఆయా రాష్ట్రాల్లో రిజర్వేన్ల వ్యవహారాలు లక్ష్మణరేఖను దాటిపోతున్నాయని భారత అత్యున్నత న్యాయస్థానం 1992లో స్పెషల్ రూలింగ్ ఇచ్చింది. విద్యా-ఉద్యోగాలలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయకూడదని, ఇది సమాజంలో మిగతా వర్గాలు నైరాశ్యానికి గురి చేస్తుందని సుప్రీం కోర్టు తన తీర్పులో వెల్లడించింది. అప్పటి వరకు అమలు చేసిన రాష్ట్రాల పేర్లను ఉటంకిస్తూ.. (రాజస్థాన్,మహారాష్ట్ర,తమిళనాడు) రాష్ట్రాల్లో 50 శాతానికి మించి కేటాయించిన రిజర్వేషన్లను సాధ్యమైతే కుదించుకోవాలని, లేని పక్షంలో అంతకు మించి అదనపు పెంపుదలను అనుమతించేది లేదని సుప్రీం న్యాయమూర్తులు రూలింగ్ ఇచ్చారు. ఈ పరిస్థితి అక్కడి పాలకులకు కాస్త మింగుడు పడని అంశమనే చెప్పొచ్చు. రాష్ట్రాల మితిమీరిన ప్రాంతీయ తత్వాన్ని ఈ రూలింగ్ నిలువరించిందనేది అప్పటి రాజ్యాంగ నిపుణుల విశ్లేషణ.

ఆర్టికల్ 46 ప్రకారం దళిత-గిరిజనులు-వెనుకబడిన వర్గాల ఆర్థిక-సామాజిక అభివృద్ధి, వెనుకబాటుతనం అనే ప్రాతిపదికనే రిజర్వేషన్లను పెంపుదల, కుదింపు చేసుకోవచ్చని భారతీయ రాజగ్రంథం విశదీకరించింది. అంతకు మించి ఈ అధికరణలో వేరే డెఫినేషన్‌లు లేవు. అదీ సుప్రీం విధించిన 50 శాతం కోటా మేరకే రిజర్వేషన్‌లు కేటాయింపులు జరగాలి. లేనిపక్షంలో న్యాయపరమైన అడ్డంకులు ఎదురవుతాయన్నది తెలిసిన వ్యవహారమే. కాని మన తెలుగు రాష్ట్రాల్లో రిజర్వేషన్ల డిమాండ్లు రాజకీయ రంగు పులుముకొన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కాపుల రిజర్వేషన్ల చిక్కుముడిని విప్పేందుకు అక్కడి సర్కార్ పెద్దలు తెగ కసరత్తు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు డిమాండ్ చేస్తున్న కాపుల ఆర్థిక సామాజిక అంశాలపై ప్రత్యేక అధ్యయనం

**రిజర్వేషన్ల వ్యవహారం రాజకీయ రంగు పులుముకొందని చాలామంది రాజ్యాంగ-న్యాయ నిపుణులు ఇప్పటికే కుండబద్దలు కొట్టారు. ఆయా రాష్ట్రాల్లో రిజర్వేన్ల వ్యవహారాలు లక్ష్మణరేఖను దాటిపోతున్నాయని భారత అత్యున్నత న్యాయస్థానం 1992లో స్పెషల్ రూలింగ్ ఇచ్చింది. విద్యా-ఉద్యోగాలలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయకూడదని, ఇది సమాజంలో మిగతా వర్గాలు నైరాశ్యానికి గురి చేస్తుందని సుప్రీం కోర్టు తన తీర్పులో వెల్లడించింది.**

చేయాల్సి ఉంది. ఆ తర్వాత బీసీ కులాల్లోని మిగతా వర్గాల అభిప్రాయ సేకరణ చేశాక 50 శాతానికి లోబడి రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంటుంది. దానికి అనుమతి అవసరం లేకపోయినా.. రిజర్వేషన్ కోటా దాటిపోతే కేంద్రం చట్టసభల్లో బిల్లు ఆమోదముద్ర పొందాల్సి ఉంది. కాని కేంద్రం కూడా ఒప్పుకొన్నా... సుప్రీం రూలింగ్ 1992 జడ్జిమెంట్ ప్రతిబంధకంగా మారుతోంది.

### రాష్ట్రాల చేతిలో పాశుపతాస్త్రాలు.. రిజర్వేషన్లు

ఇక మరో తెలుగు రాష్ట్రం తెలంగాణలో రిజర్వేషన్లను పూర్తిగా రాజకీయ ఓటుబ్యాంక్ అవసరాలకు ఎరవేస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆద్యంతం రాజకీయం కోసమే రిజర్వేషన్‌ల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఎస్సీ-ఎస్టీ-బీసీ-మైనార్టీ-వికలాంగులు మొత్తం కలిపి 50 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. ముస్లిం మైనార్టీలకు సంబంధించి విద్యా-ఉద్యోగాల్లో ఇప్పటికే 4 శాతం రిజర్వేన్ అమల్లో ఉంది. తెలంగాణలో 12 శాతమున్న ముస్లిం జనాభాకు ఏకంగా 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకొన్నారు. అందుకుగాను వారిని మతం పేరుతో కాకుండా బీసీ-ఇ పేరుతో బీసీ కమీషన్ ద్వారా ప్రత్యేక అభిప్రాయ సేకరణ కూడా నిర్వహించారు. ఆర్టికల్ 46 ప్రకారం ముస్లిం మైనార్టీ అనే పదం ఆధారంగా మతం పేరుతో రిజర్వేన్లు చెల్లవని రాజ్యాంగం చెబుతుంది. మత ప్రాతిపదికన రిజర్వేషన్‌లు చెల్లవన్నది స్వాతంత్రానికి పూర్వం నుంచి కూడా ప్రచారంలో ఉంది.

1891లో కొల్హాపూర్ మహారాజా సాహు బ్రహ్మణేతరులు, వెనుకబడిన కులాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారని చరిత్రకారులు చెబుతున్నారు. 1901 నాటికి పూర్తిగా వెనుకబడిన కులాలకు (పూర్వపు శూద్రజాతికి) ఈ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచారు. బ్రిటీష్ ప్రధాని రాంసే మెక్ డొనాల్డ్ ప్రతిపాదన మేరకు 1932 నుంచి భారత్‌లో అణగారిన వర్గాలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు వెసలుబాటు కల్పించారు. కేవలం కొన్ని రిజర్వుడ్ నియోజకవర్గాల్లో దళితులు పోటీచేసే విధంగా వారికి కేవలం దళిత ఓటర్లే ఓట్లేయాలని రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో అభిప్రాయం వ్యక్తమైంది. దీన్ని నిరసిస్తూ మహాత్మా గాంధీ నిరాహార దీక్షకు దిగారు. అయితే ఆంగ్లేయుల ఈ నిర్ణయాన్ని అంబేద్కర్ స్వాగతించడంతో భారత స్వాతంత్ర ఉద్యమకారుల్లో చీలిక వచ్చినట్లు ఆనాటి చరిత్ర చెబుతోంది. చివరగా దీన్ని కేవలం దళిత-గిరిజనులకే కాకుండా 'మూలవాసుల' అనే పదం చేర్చే విధంగా గాంధీ-అంబేద్కర్‌ల మధ్య పూనాలో ఒప్పందం కుదిరింది. దీన్నే పూనా ఒడంబడిక అంటారు. ముస్లింలు, హిందువులు, క్రైస్తవులను ఈ రాజకీయ రిజర్వేషన్ల నుంచి



అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. - బైరన్

దూరం ఉంచినట్లు పూనా ఒడంబడిక విశదీకరిస్తుంది. అంటే స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాడే మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవనే చెప్పొచ్చు. దీన్ని ఆది హిందు ఉద్యమం సాధించిన మొట్టమొదటి ఘనతగా చెబుతారు. మైనార్టీలు, మతపరమైన వెనుకబాటుతనం పేరుతో క్రైస్తవులు, ముస్లింలకు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. 2012 ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ ఉత్తరప్రదేశ్ ముస్లింలకు 13.5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇక్కడ ముస్లిం జనాభా 20 శాతం. 1992 సుప్రీం రూలింగ్ ప్రకారం అక్కడ రిజర్వేషన్లు కోటా అప్పటికే 50 శాతం దాటిపోయింది. అదనపు రిజర్వేషన్ల కేటాయింపు జరగాలి అంటే పార్లమెంటులో చట్టసవరణ జరగాలి. దానికి కేంద్రం అంగీకరించాలి. సరిగ్గా ఇదే అంశంతో మొన్నటి ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ ఘోరపరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. సాధ్యాసాధ్యాలను బేరీజు వేయకుండా ఎన్నికల హామీలిస్తే.. కేసీఆర్‌కు కూడా ఉత్తరప్రదేశ్ పరిస్థితి ఎదరవుతుందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

ఇక కర్ణాటకలో కూడా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. అక్కడ కూడా వెనుకబాటుతనం అనే పదం కన్నా ముస్లిం రిజర్వేషన్లు అనే పదం వాడడం మిగతా మతాల ఆత్మాభిమానాన్ని ప్రశ్నిస్తున్నట్లుందని రాజకీయ పండితుల విశ్లేషణ.

తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న హామీలు ఎన్నికల సంవత్సరాన్ని తలపిస్తు న్నాయి. సాధ్యం కాని హామీలతో ఇప్పటికే తలపట్టుకొంటున్న ఆయన 2019 దాటితే దొర ఎవడో..? దొంగ ఎవడో..? అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి వర్గానికి కనెక్టు కావాలని వృత్తి కులాలను, బీసీలను, ముస్లింలను, దళితులను, గిరిజనులు ఇలా.. ప్రతి ఒక్కరికి రిజర్వేషన్లు పెంచేస్తానని హామీలు ఇవ్వడం రాష్ట్ర జనాభాలో మిగతా వర్గాల్లో నైరాశ్యానికి గురిచేస్తుంది. పైగా ఆయన టీఆర్ఎస్ పార్టీ హామీ ఇస్తున్న రిజర్వేషన్ల కల్పన ఆచరణ సాధ్యం కాదు. కారణం బీసీలకు 25 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 6, వికలాంగులకు 3, మాజీసైనికులకు 1 శాతం.., అన్నీ కలిపి 50 శాతం. ఇక అన్ని కేటగిరిల్లో కలిపి మహిళా రిజర్వేషన్ 33.3 శాతం. మిగిలింది రిజర్వేషన్ లేని పురుషుల విభాగానికి 16.6 శాతం అన్నమాట. అంటే కేసీఆర్ హామీ ఇస్తున్నట్లు ముస్లింలకు 12 శాతం, ఎస్టీ–ఎస్సీలకు మరో 4 శాతం అదనం అనుకొన్నా... మొత్తం 16 శాతం ఓసి క్యాటగిరీ నుంచి తొలగించి వీరికి కేటాయించాల్సి ఉంటుంది. అంటే మెరిట్ కోటా లేనట్లు. రిజర్వేషన్లను ఈ తరహాలో ప్రోత్సాహించి కేసీఆర్ ఏ సందేశాన్ని ఇవ్వాలను కొంటున్నాడు..? రాష్ట్రంలో అంతర్యుద్ధానికి దారితీసే ఈ అంశం పట్ల కేసీఆర్ నాణానికి ఒకవైపే అంటే ఓటు బ్యాంక్ రాజకీయాల వైపే చూస్తున్నారు. ఇంకో వైపు చూడడం లేదన్నది సుస్పష్టం. ఒకవేళ బీసీ కులాల రిజర్వేషన్లు కోత విధించి ముస్లింలు, దళిత–గిరిజనుల కోటా పెంచితే ఆయా వర్గాల్లో మరింత అశాంతి చవిచూడక తప్పదు. మొత్తానికి కేసీఆర్ రిజర్వేషన్ల తేనెతుట్టను కదిపాడు. తేనె టీగల దాడిలో అజేయంగా బయట పడతాడా..? లేక అఖిలేష్ యాదవ్ తరహాలో బ్యాలట్ బాక్స్ ముందు బోల్తా పడుతాడా..? కాలమే నిర్ణయించాలి. ■




ఏప్రిల్ 14న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురలీధర్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్ధన్ రెడ్డి సహా బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద బిజెపి శ్రేణులు వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పూలే సేవలను స్మరించుకున్నారు.

# మత రిజర్వేషన్లపై భగ్గుమన్న బిజెపి

రాజ్యాంగ విరుద్ధమైన మత రిజర్వేషన్లపై బిజెపి మరోసారి భగ్గుమంది. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన రోజు ఏప్రిల్ 16న అసెంబ్లీ ముట్టడి, మరుసటి రోజు ఏప్రిల్ 17న కలెక్టరేట్ ముట్టడిని ఉధృతంగా చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా జరిగిన ఆందోళనల్లో పెద్ద సంఖ్యలో బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ అణిచివేతలను, పోలీసుల అరెస్టులు, గృహ నిర్బంధాలను ఎదురించి ఏప్రిల్ 16 ఉదయం నుంచే బిజెపి శ్రేణులు, అనుబంధ సంఘాలు నిరసనలకు దిగాయి. జిల్లా నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొన్నిచోట్ల ముఖ్య నాయకులను గృహనిర్బంధం చేశారు.

మత రిజర్వేషన్లను నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి బిజెపి యువమోర్చా నాయకులు యత్నించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి అసెంబ్లీ వైపు దూసుకు రావడంతో కార్యకర్తలను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేశారు. యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ సహా పది మందిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. భరత్ గౌడ్‌ను ముందుగా గోషామహల్ పీఎస్‌కు తీసుకెళ్లి అక్కడి నుండి టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అటు హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీసులు... కార్యకర్తలను బయటకు రానీయకుండా అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నేతలను, కార్యకర్తలను అరెస్టు చేయడంతో పోలీస్ స్టేషన్లన్నీ బిజెపి శ్రేణులతో నిండిపోయాయి. హైదరాబాద్ సహా జిల్లాల్లో పలుచోట్ల ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. యువమోర్చా కార్యకర్తలు, ఓయూ విద్యార్థులు టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం ముట్టడించారు.






### అసెంబ్లీలో ఎమ్మెల్యేల ఆందోళన

ముస్లిం రిజర్వేషన్ల బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న బిజెపి ఎమ్మెల్యేలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృత్వంలో ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నల్లకండువాలు ధరించి పాదయాత్రగా అసెంబ్లీకి వచ్చారు. బిల్లు కోసం ఏర్పాటు చేసిన శాసనసభ ప్రత్యేక సమావేశాలను స్తంభింపజేశారు. బీసీ-ఇ కేటగిరీ కింద ముస్లింలకు రిజర్వేషనను 12 శాతం పెంచడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు. బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో అధికార పార్టీ అప్రజాస్వామికంగా వారిని సస్పెండ్ చేసింది. మతపరమైన రిజర్వేషన్లు, ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ అసెంబ్లీ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహం ముందు బైఠాయించారు. పోలీసులు వారిని అరెస్టుచేసి, రోజంతా బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఉంచి రాత్రి విడుదల చేశారు. అటు శాసనమండలిలో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు వాకౌట్ చేశారు.

### జోరుగా కలెక్టరేట్ల ముట్టడి

ఏప్రిల్ 17న సోమవారం కలెక్టర్ కార్యాలయాల ముట్టడి జోరుగా సాగింది. సోమవారం సైతం పోలీసులు అరెస్టుల పర్వం కొనసాగించారు. రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ రంగారెడ్డి జిల్లా, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు హైదరాబాద్, బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి సంగారెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నల్గొండ, ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించారు. వీరితో కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నేతలందరినీ ఎక్కడిక్కడ అరెస్టు చేశారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం అణిచివేతకు పాల్పడుతున్నప్పటికీ బిజెపి శ్రేణులు మాత్రం నిరసనల జోరు తగ్గించలేదు. రాజ్యాంగ విరుద్ధమైన, సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న మత రిజర్వేషన్లపై బిజెపి ఆందళనలు కొనసాగిస్తూనే ఉంది.

**-జనసందేశ్ ప్రతినిధి**







వస్తువులను వదిలేవాడి కంటే వాంఛలను వదిలేవాడు గొప్పవాడు.

రాష్ట్రపర్వం



# ముందస్తు ఎన్నికల సన్నాహాలలో కేసీఆర్!

• ప్రవీణ్

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు మౌనంగా ఉండి ఇప్పుడు వేగంగా ప్రజాకర్షణ కార్యక్రమాల వైపు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు మొగ్గు చూపడం చూస్తే ముందస్తు ఎన్నికల కోసం సిద్ధపడుతున్నట్లు స్పష్టం అవుతుంది. రైతులకు ఒక సంవత్సరం తరువాత ఉచితంగా ఎరువులు సరఫరా చేస్తామని ఇప్పుడే ప్రకటించడం, మరో వంక హడావుడిగా ఏప్రిల్ 16 ఆదివారం రాష్ట్ర శాసనసభ సమావేశ పరచి ఎస్టీ, ముస్లింలకు రిజర్వేషన్ పెంచుతూ బిల్లులను ఆమోదించడం గమనిస్తే ఇవన్నీ ముందస్తు ఎన్నికల కోసమే అని భావించవలసి వస్తుంది.

తన పాలన పట్ల ఎప్పటికప్పుడు అంతర్గత సర్వేలు చేయించుకొంటున్న ముఖ్యమంత్రికి ప్రజలలో అసంతృప్తి పెరుగుతుందని గ్రహించారు. ప్రతిపక్షాలు ఇంకా ఎన్నికలకు సిద్ధపడక పోవడాన్ని అనువుగా తీసుకొని ఒక సంవత్సరం ముందుగానే ఎన్నికలకు వెళితే తిరిగి అధికారంలోకి రావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలుస్తున్నది. 2019 ఎన్నికల వరకు ఆగితే అప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభావం మరింత పెరిగి, తెలంగాణలో సైతం బిజెపి పాగా వేసే అవకాశాలు ఉన్నాయని అధికార పక్షంలో ఆందోళన పెరుగుతున్నది.

ఉత్తర ప్రదేశ్‌లోనూ బిజెపికి తెలంగాణలో కన్నా ఎక్కువ బలం లేదు. అయితే రెండేళ్లపాటు వ్యూహాత్మకంగా పని చేయడంతో సంచలన విజయం సాధించగలిగింది. ఇప్పుడు తెలంగాణ తో సహా మరికొన్ని రాష్ట్రాలపై స్వయంగా తాను దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు బిజెపి అధ్యక్షుడు అమిత్ షా ప్రకటించారు. ఆయన దృష్టిలో పార్టీ అధికారంలోకి రావడానికి అవకాశం గల రాష్ట్రాలలో తెలంగాణతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. తెలంగాణ కు సంబంధించి న వ్యూహ రచన కోసం వచ్చే నెల ఈ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు కూడా ఆయన ప్రక టించారు.

బిజెపికి వ్యవధి ఇస్తే ప్రమాదం అని కేసీఆర్ గ్రహించినట్లున్నారు. అందుకనే అనూహ్యంగా రాష్ట్రంలోని రైతులందరికీ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉచితంగా ఎరువులు అందజేస్తామని ప్రకటించారు. అంతకు రెండు రోజుల ముందే జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాన్ని ఆయన కనీసం ప్రస్తావించక పోవడం గమనార్హం. ఉన్నత అధికారులలో కూడా ఈ దిశగా ఎటువంటి కసరత్తు చేసినట్లు కనబడదు. అంటే అమలు చేయడం కోసం కాకుండా, సంచలనంతో ఓట్లు పొందటం కోసమే ఉచిత ఎరువులు అంశాన్ని ముందుకు తెచ్చినట్లు స్పష్టం అవుతుంది.

అదేవిధంగా బిసి-ఇ పేరుతో ముస్లింలకు రేజర్వేషన్ల సదుపాయాన్ని పెంచడం, ఎస్టీలకు పెంచడం కూడా ఓటర్లను ఆకట్టుకోవడం కోసమే అని భావించవలసి వస్తున్నది. గిరిజన తండాలు అన్నింటిని గ్రామ పంచాయతీలుగా చేస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఆ దిశలో ముందడుగు వేయడం లేదు. అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి, రెండు పడకల ఇల్లు వంటి హామీల విషయంలో కూడా అమలు నత్తనడకలో ఉంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠ'గా చెబుతున్న మిషన్ కాకతీయ,

**తన పాలన పట్ల ఎప్పటికప్పుడు అంతర్గత సర్వేలు చేయించుకొంటున్న ముఖ్యమంత్రికి ప్రజలలో అసంతృప్తి పెరుగుతుందని గ్రహించారు. ప్రతిపక్షాలు ఇంకా ఎన్నికలకు సిద్ధపడక పోవడాన్ని అనువుగా తీసుకొని ఒక సంవత్సరం ముందుగానే ఎన్నికలకు వెళితే తిరిగి అధికారంలోకి రావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణలో సైతం బిజెపి పాగా వేసే అవకాశాలు ఉన్నాయని అధికార పక్షంలో ఆందోళన పెరుగుతున్నది.**

మిషన్ భగీరథ వంటి పథకాలకు అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించడం లేదు. కోటి ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకు వస్తానని చెప్పడమే గాని అందుకు అవసరమైన నిధుల గురించి మౌనం వహిస్తున్నారు.

మొదటి నుండి కేసీఆర్‌ది రైతు వ్యతిరేక' ప్రభుత్వం అనే ముద్ర పడింది. రైతు ఆత్మహత్యలను నిలిపే ప్రయత్నం చేయక పోవడం, మిరప తదితర రైతులు గిట్టుబాటు ధరలు లభించక రోడ్లు ఎక్కుతూ ఉంటే వారికి ప్రభుత్వ పరంగా ఎటువంటి సహాయం అందించక పోవడం, ఇన్ పుట్ సబ్సిడీ కేంద్రం నుండి వచ్చినా రైతులకు అందించక పోవడం, కరువు పీడిత రైతులకు ఎటువంటి సహాయం చేయక పోవడం తెలిసిందే.

పైగా, వ్యవసాయ రుణాలను పూర్తిగా రద్దు చేసినందుకు ముఖ్యమంత్రికి రైతులతో సత్కారం చేయించారు. మొత్తం రూ.17 వేల కోట్ల రుణాలను నాలుగు వాయిదాలలో రద్దు చేశారని అంటున్నారు. ఈ రుణాల రద్దు వల్లన రైతులు ఎవరైనా పూర్తిగా రుణ విముక్తి పొందారా..? వారికి తాజాగా తిరిగి రుణ సదుపాయం కలిపించారా..? వారి జీవితాలలో ఈ రద్దు ఏదైనా గుణాత్మక మార్పుకు దారితీసిందా..? వంటి ప్రశ్నలకు ఈ ప్రభుత్వం వద్ద సమాధానాలే లేవు.

ఈ రుణాల రద్దు బ్యాంకులకు వసూలు కాని అప్పులను రద్దు చేసుకొని, తిరిగి అప్పులు ఇచ్చినట్లు రికార్డులను మార్చుకోవడం ద్వారా వాటి ద్రవ్య పరిస్థితులు మెరుగు పరచుకోవడం కోసం మాత్రమే ఉపయోగపడినట్లు కని పిసుంది. ఇప్పుడు ప్రకటించిన ఉచిత ఎరువుల సరఫరాలో సైతం ప్రభుత్వం వద్ద స్పష్టత లేదు. చివరకు మంత్రులు, ఉన్నతాధికారులు వివరాలు అడిగితే తలలు పట్టుకొంటున్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు ఈ ప్రయోజనం వర్తిస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎవరికి భూమి ఉంటే వారే రైతు. వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఎకరాకు రూ.4000 వేలు వేస్తామంటూ కేసీఆర్ ప్రకటించారు. ఈ ప్రకటన కౌలు రైతుల్లో గుబులు రేపుతోంది. పంటలను సాగు చేసేది తామే అయినా పంట రుణాలు సహా ప్రభుత్వం ఇచ్చే ఎటువంటి ప్రోత్సాహకాలూ తమకు అందడం లేదని వారిలో ఆవేదన వ్యక్త మవుతోంది. రుణమాఫీ ప్రయోజనాన్ని భూమి యజమానులకే కట్టబెట్టారని.. ఇప్పుడు సబ్సిడీ ఎరువులకు ఇచ్చే ప్రోత్సాహకాన్నీ వారి ఖాతాల్లోనే వేస్తున్నారని.. నిజంగా భూమిని సాగు చేసి.. అప్పుల పాలవుతున్న.. అన్ని కష్టాలనూ ఎదుర్కొంటున్న కౌలు రైతులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ పథకంలో పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్న రైతులకే మాఫీ అమలైంది. పెద్ద సంఖ్యలో కౌలు రైతులు మాఫీకి నోచుకోలేకపోయారు. వాస్తవానికి సాగుచేస్తున్న వారిలో అత్యధికులు కౌలు రైతులే కావడం గమనార్హం. చాలామంది తమ భూమిని కౌలుకు ఇచ్చి ఇతర వృత్తులు.. ఉద్యోగాలు చేసుకుం టున్నారు. ఇటువంటి సంచలన ప్రకటనలు అన్ని ముందస్తు ఎన్నికలకు చేస్తున్న సన్నాహాలు మాత్రమేనని... రైతులను ఆదుకోడానికి చేస్తున్న ప్రయత్నం కాదని స్పష్టం అవుతుంది. ■

మనమాట

# అంబేద్కర్, దీన్‌దయాళ్‌ల మేళవింపే "న్యూ ఇండియా"

డా॥ కె.లక్ష్మణ్
బిజెపి తెలంగాణ అధ్యక్షుడు



ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన అనంతరం బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విజయోత్సవ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ "న్యూ ఇండియా – న్యూ థికింగ్" అన్న నినాదాన్ని ఇచ్చారు. ఇది చాలా నిర్ణయాత్మకమైన ఆలోచనలతో ఇచ్చిన నినాదం. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అభివృద్ధితో మేళవించి ఆచరణలో పెట్టేందుకే చేసిన నినాదం.

నెహ్రూ పేరు ప్రతిష్ఠల ముందు మిగతా నాయకులు ఎవరు నిలబడలేకపోయారన్నది రాజకీయ విశ్లేషకుల వాదన. మళ్ళీ 70 సంవత్సరాల తరువాత దేశం మొత్తం అంగీకరించిన, దేశవ్యాప్తంగా ప్రభావం చూపించగల నేతగా నరేంద్రమోదీ అవతరించాడు. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. దాదాపుగా ఏకపార్టీ వ్యవస్థ ఉన్న రోజులవి. దేశ స్వాతంత్ర్యం తమ వల్లే వచ్చిందన్న భావన అటు కాంగ్రెస్‌లోను, కాంగ్రెస్ వల్లే స్వాతంత్ర్యం వచ్చిందన్న భావన ఇటు ప్రజల్లోను ఉన్న రోజులు. ఇప్పుడు విభిన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రాంతీయ పార్టీలు, జాతీయ రాజకీయాల్ని శాసిస్తున్న రోజులు. కుల, మత రాజకీయాల ప్రాబల్యం పెరగడం, బహు పార్టీ వ్యవస్థలో అనేక మంది హేమాహేమీల్లాంటి నాయకుల్ని మట్టికరిపిస్తూ సాధించిన విజయం నరేంద్రమోదీ సమ్మోహన శక్తికి నిదర్శనం. కేవలం ఓట్ల కోసం, సీట్ల కోసం, అధికార కోసం చేస్తున్న ప్రయత్నం కాదు. చిత్తశుద్ధితో, నిజాయితీతో ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తామన్న నమ్మకాన్ని ప్రజలకు కల్పించడం వల్ల సాధ్యమయ్యింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అధ్యయనాల అనంతరం సువిశాల జాతీయ దృక్పథంతో నూతన భారతావనిని ఆవిష్కరించాలన్న అంబేద్కర్ ఆలోచనల నుండి పుట్టుకొచ్చిన సామాజిక భారత నిర్మాణం వల్ల మాత్రమే సాధ్యమయ్యింది. ఆ మహనీయుని ఆశయాలను ఆచరణలో చూపడం వల్లనే నరేంద్రమోదీ ఇన్ని విజయాలు సాధించగలిగారు. ఇన్నేళ్ళు అంబేద్కర్ పేరును అడ్డం పెట్టుకొని అధికారం కోసమే రాజకీయాలు చేసిన నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మొదటి నుంచి నరేంద్రమోదీపై విపక్షాలు చేస్తున్న కుట్రపూరిత విమర్శలను గ్రహించారు కాబట్టే ప్రజలు దేశవ్యాప్తంగా మద్దతిస్తున్నారు. అంబేద్కర్ ఆలోచనల్ని ఆచరణలో చూపిస్తున్నందువల్లే బిజెపి దేశవ్యాప్తంగా అధికారాన్ని చేపడుతుంది.

1949 నవంబర్ 25న కాన్స్టిట్యూషనల్ అసెంబ్లీని ఉద్దేశించి అంబేద్కర్ చారిత్రాత్మక ప్రసంగం చేశారు. మోదీ న్యూ ఇండియా నినాదానికి ఆ ప్రసంగమే స్ఫూర్తి. అంబేద్కర్ జాతీయ అంసెంబ్లీలో మాట్లాడుతూ.. "భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది కాని సామాజిక స్వాతంత్ర్యం ఇంకా రాలేదు. సమాజంలో కులమతాలకు అతీతంగా మానవాళి మనుగడ సాధించినప్పుడే, అంటరానితనం, అస్పృశ్యత లాంటి సామాజిక దురాచారాలు రూపుమాపినప్పుడే నిజమైన సామాజిక స్వాతంత్ర్యం వచ్చినట్లు. అట్టడుగు వర్గాలు, సంపన్న వర్గాలతో సమానంగా అన్ని రంగాలలో కలిసి ముందుకు వెళ్లినప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి పథం వైపు దూసుకుపోతుంది. అదే నిజమైన సామాజిక స్వాతంత్ర్యం. ఈ దేశం భౌగోళికంగా ఒక దేశంగా ఉన్నప్పటికి దేశంలోని ప్రజలందరి మధ్య సోదరభావం, స్వేచ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసినప్పుడే దేశం ఒక జాతిగా రూపొందుతుంది. ఒక జాతిగా బలంగా ఉన్న దేశాభివృద్ధిని ఎవ్వరూ నిలువరించలేరు. నిచ్చనమెట్ల కుల వ్యవస్థే ఈ దేశం జాతిగా నిర్మాణం అయ్యేందుకు ఆటంకం అన్నది సత్యం. దేశం ఆర్థికంగా స్వావలంబన సాధించాలి. కులమతాలకు అతీతంగా ప్రభుత్వాలు ఏర్పాటు కావలసిన అవసరం ఉంది. ఎంతమంచి రాజ్యాంగమైనా సరైన పాలకులు లేకుంటే అది వ్యర్థమే అవుతుంది. సమర్థులైన పాలకులు మాత్రమే రాజ్యాంగాన్ని రక్షించగలుగుతారు అప్పుడే రాజ్యాంగానికి వరమార్థం చేకూరుతుంది" అంటూ అంబేద్కర్ భావోద్వేగ పూరితంగా ప్రసంగించారు. ఆ ప్రసంగం "గ్రామర్ ఆఫ్ అనర్కీ" పేరుతో విశేష ప్రాచుర్యం పొందింది. బాబా సాహెబ్ కలలుగన్న కుల రహిత, మత రహిత ప్రభుత్వం ఇన్నేళ్లకు భారతావనిలో మోదీ నాయకత్వంలో ఆవిష్కృతమవుతున్నది. రాజ్యాంగం ద్వారా ఎన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపి నవభారత నిర్మాతగా అవతరించిన అంబేద్కర్ ఆలోచనల్ని, ఆచరణలో చూపించిన నాయకుడిగా మోదీ గుర్తింపు పొందారు. నిజం చెప్పాలంటే అంబేద్కర్ కలలుగన్న భారతావని మోదీ నాయకత్వంలోనే రూపొందుతుంది. ఓ పక్క సమర్థ నాయకుడిగా ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందుతూ, మరో పక్క దార్శనికత కలిగిన ఆలోచనా విధానాలతో దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారు.

భారతదేశంలో ఎంతో మంది గర్వించదగ్గ నాయకులు ఎన్నో ఆలోచనలను మనకందించారు. వీరిలో ప్రధానంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఒకరు. ఈ దేశంలోని అట్టడుగున ఉన్న ప్రతి మనిషికి అభివృద్ధి ఫలాలు అందాలనేది ఆయన ప్రవచించిన అంత్యోదయ సిద్ధాంతం. గ్రామీణ భారతంలో ప్రతి పేదవాడు ఆకలిని అధిగమించి, పేదరికాన్ని అధిరోహించాలన్నదే అంత్యోదయ లక్ష్యం. నరేంద్రమోదీ అంత్యోదయ వాదాన్ని అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక, సమానత్వం సమపాళ్లలో మేళవించి న్యూ ఇండియా నినాదంతో అభివృద్ధికి బాటలు పరుస్తున్నారు. అంబేద్కర్ చెప్పిన కుల రహిత సమాజం, మోదీ ఆచరిస్తున్న ఏకాత్మ మానవతావాదం లక్ష్యం కూడా 'న్యూ ఇండియా' నినాదంలో ఇమిడి ఉన్నాయి. ఈ ముగ్గురు మహా నాయకుల ఆలోచనల మేళవింపు, ఈ ప్రభుత్వ విధానంలో సాక్షాత్కరిస్తుంది. భారతదేశానికి ఉన్న ఇలాంటి సమర్థ దార్శనిక నాయకత్వం ప్రపంచంలో మరే దేశానికి లేదు. భారత రాజ్యాంగ రచన సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో ఓ బృందం, ఓ విదేశీ ప్రతినిధిని సంప్రదించి భారతదేశానికి రాజ్యాంగం రాయాలంటూ కోరింది. ఆ ప్రతినిధి వెంటనే భారతదేశంలో అంబేద్కర్ లాంటి మేధావులుండగా మేము రాజ్యాంగం రాయడం ఏంటని ఎదురు ప్రశ్నించారు. అంబేద్కర్‌ని సంప్రదించమని సలహా ఇచ్చారు. అప్పటికే



నిజమైన సౌఖ్యం అనుభవించాలంటే అజ్ఞానం తొలగాలి. – శ్రీ రమణ మహర్షి

అంబేద్కర్ మేధాశక్తిని ప్రపంచం గుర్తించిదన దానికి ఈ సంఘటనే నిదర్శనం. ఈ దేశకాలమాన పరిస్థితుల్ని అవగతం చేసుకుని భవిష్యత్తుపై దూరదృష్టి కలిగిన వ్యక్తిగా, ఇప్పటికీ, ఎప్పటికీ దేశ అవసరాలకు సరిపోయే విధంగా బలమైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశంలో అందరి మన్ననలను పొందారు అంబేద్కర్. ఇప్పుడు దేశంలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా సామాన్యుడిని చేరేలా రాజ్యాంగం దారిచూపింది. ప్రజలందర్నీ అభివృద్ధిలో భాగస్వాములను చేయడం, ప్రభుత్వం అంటే ప్రజలందరూ అన్న భావన తీసుకొచ్చి పౌరులకు బాధ్యతలు కల్పించింది రాజ్యాంగం. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల విషయాల్లో తక్కువ జోక్యం చేసుకుంటూ, పరిపాలన ఎక్కువ చేస్తూ నిజమైన సామాజిక స్వాతంత్ర్యాన్ని రాజ్యాంగపరమైన హక్కుల్ని పౌరులకు ఇచ్చింది. అంబేద్కర్ ఆలోచనల నుండి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కేంద్ర ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీలకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అనేక రాయితీలు ప్రకటించి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు కృషి చేస్తుంది. అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడు కూడా ప్రభుత్వ ఫలాలను అందుకోగలుగుతున్నాడంటే, ప్రభుత్వ కార్యకలాపాలలో పాలుపంచుకో గలుగుతున్నాడంటే అది పేదవాడి సాధికారతకు చిహ్నంగా భావించాలి.

కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఇంతవరకు ఏ ప్రభుత్వం నిర్వహించనివిధంగా నిర్వహిస్తున్నది. అంబేద్కర్ జన్మ స్థలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తూ స్వయంగా ప్రధానే సందర్శించి జన్మదిన వేడుకల్లో పాల్గొంటున్నారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తరువాత లండన్‌లో అంబేద్కర్ విద్యనభ్యసించిన ఇంటిని భారతీయ వారసత్వ సంపదగా గుర్తించి కొనుగోలు చేశారు. వడోదరలోని సంకల్ప భూమిలో 125 కోట్ల రూపాయలతో స్మారక భవనాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేసింది భారత ప్రభుత్వం. నాగ్‌పూర్‌లోని అంబేద్కర్ ధర్మ దీక్ష స్వీకరించిన దీక్షా స్థల్‌లో ప్రతి దసరా పండగ రోజున భవ్య మేళ ఏర్పాటు చేస్తూ ఆ మహనీయున్ని స్మరించుకుంటున్నాం. నాగ్‌పూర్ దగ్గరలోని చించోలీలో అంబేద్కర్ వాడిన వస్తువులు ఇన్నేళ్ళుగా ఎవ్వరూ పట్టించోక పోవడంతో చెదలు పట్టాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 60 ఏళ్ళు అధికారం అనుభవించిన పార్టీలకు ఆ మహనీయుడి జ్ఞాపకాలను కూడా కాపాడలేక పోవడం అంబేద్కర్ పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. ఇటీవలే ఆ వస్తువులు కాపాడేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. అంబేద్కర్‌ను అంతర్జాతీయ సమాజం గుర్తుంచు కొనేవిధంగా ఐక్యరాజ్య సమితిలో 125వ జయంతి ఉత్సవాలు జరుపడం వెనుక కేంద్ర ప్రభుత్వం ఎంతో రాజనీతి ప్రదర్శించి విజయం సాధించింది. అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ప్రతిష్ఠాన్ పేరిట 15 జన్‌పథ్ ఢిల్లీలో 200 కోట్ల రూపాయలతో అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్రం సంకల్పించింది. ఓ పక్క అంబేద్కర్‌ను స్మరించుకుంటూనే మరో పక్క ఆయన ఆశయాలను అమలు చేస్తూ సామాజిక సాధికారతే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తుంది.

> **"కుల ప్రయోజనాలకు, జాతీయ ప్రయోజనాలకు మధ్య వైరుధ్యాలు ఏర్పడితే, నేను జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తాను. అదే సమయంలో వ్యక్తిగత ప్రయోజనాలకు, కుల ప్రయోజనాలకు మధ్య వైరుధ్యాలు ఏర్పడితే, నేను కుల ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తాను,"**

మొదటి నుంచి అంబేద్కర్ ఆలోచనలు ఈ దేశ భవిషత్తుతో ముడిపడి వున్నాయి. "కుల ప్రయోజనాలకు, జాతీయ ప్రయోజనాలకు మధ్య వైరుధ్యాలు ఏర్పడితే, నేను జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తాను. అదే సమయంలో వ్యక్తిగత ప్రయోజనాలకు, కుల ప్రయోజనాలకు మధ్య వైరుధ్యాలు ఏర్పడితే, నేను కుల ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తాను," అన్న అంబేద్కర్ మాటలు ఈ దేశం పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలను తేటతెల్లం చేస్తాయి. వ్యక్తి కంటే దేశం గొప్పదన్న ఆయన మాటలు ఎల్లప్పుడు ఆచరనీయం. ఎన్ని దేశాల్లో విద్యనభ్యసించినప్పటికి మాతృదేశంపై మమకారంతో ఈ దేశంలో వున్న సామాజిక దురాచారాలను ఏవిధంగా రూపుమాపాలన్న ఆశయంతో నిత్యం పరితపించాడు. తను ప్రత్యక్షంగా అనుభవించిన సామాజిక అంటరానితనం, భావి తరాలు అనుభవించ రాదన్న భావనతో వ్యవస్థీకృత పరిష్కారం కోసం ఆలోచించాడే తప్ప, ఏనాడు ఎవ్వరినీ నొప్పించలేదు. అందుకే ఈ సామాజిక దురాచారాల్ని చట్టబద్ధంగా అణచడం ద్వారా శాశ్వత విజయాన్ని సాధించి తరతరాలకు ఆదర్శప్రాయు డయ్యాడు. 'కులం పునాదులపై ఒక జాతినిగాని, ఒక సంస్కృతిని గాని నిర్మించలేము' అన్న ఆయన భావన కులాన్ని కూకటివేళ్లతో పెకలించడం ద్వారానే నిజమైన జాతిని, నీతిని నిర్మించగల మని నిరూపించాడు. అంబేద్కర్ మహాశయుడు ప్రవచించిన, ఆలోచించిన ప్రతి అంశం ఈ రోజు మనకు సాక్షాత్కరిస్తుంది. కులం లేని, మతం లేని ప్రభుత్వంగా మోదీ ప్రభుత్వం అడుగడుగున ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుంది. అంబేద్కర్‌తో పాటు ఆయనను అనుసరిస్తూ ఎంతో మంది జాతీయవాదులు దేశ మువ్వన్నెల పతాకాన్ని ప్రపంచ యవనికపై రెపరెప లాడిస్తూ భవిష్యత్ తరాలకు ఆ పరంపరను అందిస్తూ వచ్చారు. జాతీయవాద నినాదంతో దేశ ప్రజలందరిని ఒక జాతిగా నిలిపి ఉంచుతూనే, కటిక పేదరికాన్ని ఈ దేశం నుండి పారదోలేందుకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వంటి వారు అంత్యోదయ సిద్ధాంతాన్ని జాతీయవాదానికి అన్వయించడం ఓ గొప్ప దిగ్దర్శనం. ఆ పరంపరను కొనసాగిస్తూ, ఆధునిక భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ వారిని అనుసరిస్తున్నాడు నరేంద్రమోదీ. అంబేద్కర్ నుండి మోదీ వరకు దేశం కోసం, జాతి నిర్మాణం కోసం పరితపించిన ప్రతి నాయకుడిని ఈ దేశ ప్రజలు ఆదరిస్తున్నారు. అందుకే అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో, వర్గానికో ప్రతినిధి కాదు. అంబేద్కర్‌ను కులమతాలకు ఆపాదించడమంటే ఆయన ఖ్యాతిని తగ్గించడమే అవుతుంది. అంబేద్కర్ ఈ దేశానికి ప్రతినిధి. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలు ఈ దేశ వారసత్వ సంపద. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప మేధావి అంబేద్కర్. అందుకు భారతీయులుగా మనం గర్వ పడాలి. ఆ మహనీయుడు చూపిన సర్వమానవ సౌభ్రాతృత్వం గతానికి, వర్తమానానికి, భవిష్యత్తుకి కూడా ఆదర్శప్రాయం, ఆచరణీయం. ■

ముఖాముఖి

# దీన్‌దయాళ్ జీ సందేశం ప్రతి ఇంటికీ చేరాలి



**ఏప్రిల్ 6న బిజెపి 37 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి (సంఘటన) రాంలాల్ కమల్ సందేశ్ కార్యనిర్వాహక సంపాదకుడు డాక్టర్ శివశక్తి బక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో సంస్థాగత వ్యవహారాలు, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాల నేపథ్యంలో చేపట్టబోయే కార్యకలాపాల గురించి చర్చించారు.**

**ప్ర: ఇటీవల జరిగిన బిజెపి భారీ విజయాలను నమోదు చేసుకుంది. పార్టీకి, కార్యకర్తలకు ఈ విజయం ఇచ్చే సందేశం ఏమిటి?**

**జ:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయాలు కచ్చితంగా అపూర్వమైనవే. నాలుగు రాష్ట్రాల్లో పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మన ఎమ్మెల్యేల సంఖ్య, ఓట్లు కూడా పెరిగాయి. సమాజంలోని అన్నివర్గాల వారు మనకు ఓట్లు వేశారు. ముఖ్యంగా పేదల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల వల్ల పార్టీ పట్ల, నాయకత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలు బిజెపికి అనుకూలంగా ఓటు వేసిన విషయాన్ని ఇక్కడ గమనించాలి.

ఇప్పటివరకు స్థానిక అంశాలు ఎన్నికల్లో ప్రధాన పాత్ర వహించేవి. ఇప్పుడు ప్రజలు సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చే రాజకీయాలకు పట్టం కడుతున్నారు. ప్రజాస్వామ్యం బలోపేతమవుతున్నదనడానికి ఇది నిదర్శనం. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో పార్టీ మూడింట రెండువంతుల మెజారిటీ సాధించడం గొప్ప విషయమే. 2014 ఎన్నికలు ముగిసిన వెంటనే కార్యకర్తలు సంస్థాగత సన్నాహాలు మొదలుపెట్టి పరివర్తన యాత్రలు, ఇతర కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించడం ప్రారంభించాక ప్రజలు కూడా ఉత్సాహంగా ముందుకు వచ్చి మద్దతు ఇచ్చారు. కార్యకర్తల్లో ఉత్సాహం ఉప్పొంగుతున్నప్పుడు, వ్యవస్థాగత యంత్రాంగం సవ్యంగా ఉన్నప్పుడు, నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం ఉన్నప్పుడు, ఎన్నికల ప్రచార విధానం పకడ్బందీగా ఉంటే సంకల్పాన్ని ఓట్లుగా మార్చడం, ప్రజలను పోలింగ్ బూత్‌ల దగ్గరకు తీసుకురావడం అంత కష్టమేమీ కాదు. యూపీలో ఇతర రాష్ట్రాల్లో అదే జరిగింది. గోవా, మణిపూర్‌లలో సీట్లు తక్కువే ఉన్నా ప్రజలు మాత్రం పెద్ద సంఖ్యలో బిజెపికి ఓట్లు వేశారు. అందువల్ల సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే రాజకీయ బాధ్యతా మనమీదే ఉంది, ఆ విధంగానే మనం ఆ బాధ్యతను నిర్వర్తించాం. రాజకీయాల్లో నిద్రపోయేవాళ్ళు ఎప్పటికీ రాణించలేరు. మెలకువగా ఉండే వాళ్ళే విజయం సాధిస్తారు.

ఈ రాష్ట్రాల్లో విజయం తర్వాత మార్చి 12న కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి చెప్పిన మాటలు చాలా ముఖ్యమైనవి. నిండుకుండ తొణకదని, పళ్ళతో నిండుగా ఉండే చెట్టు ఒంగి ఉంటుందని, అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయం నేపథ్యంలో అణిగిమణిగి ఉండాలని ప్రధాని సూచించారు. ఈ విజయాలను చూసి పొంగిపోకూడదు, శిఖరాగ్రానికి చేరుకు న్నామని సంతృప్తి చెందకూడదు. విజయాల స్ఫూర్తితో ముందుకు సాగిపోవడమే బిజెపి కార్యకర్తల లక్షణం. 2014 ఎన్నికల ఫలితాలతో ఆత్మసంతృప్తి చెంది విశ్రమించక ముందుకు సాగిపోయాం. మనకు బలం తక్కువగా ఉన్న రాష్ట్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాం. దానివల్లే ఈనాడు అసోంలో మన ప్రభుత్వం ఏర్పడింది, ఒడిశా పంచాయతీ ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాం. ఇప్పుడు నెలకొన్న వాతావరణం తప్పకుండా మన పార్టీ సంస్థాగతంగా విస్తరించి, బలం పుంజుకోడానికి, తద్వారా ఎన్నికల్లో మరిన్ని ఘనవిజయాలు సాధించడానికి దోహదం చేస్తుంది.

**ప్ర: ఈనాడు బిజెపి "పాలనా పార్టీ"గా అవతరించింది. ఇది కార్యకర్తల బాధ్యతను అనేక రెట్లు పెంచుతుంది. మారిన పరిస్థితుల్లో కార్యకర్తలు తమ బాధ్యతలను ఎలా నిర్వర్తించాలి?**

**జ:** బిజెపి "పాలనా పార్టీ"గా మారిందని మీరు చెప్పిన మాట నిజం. ప్రతిపార్టీకి ఒక గుర్తింపు ఉంటుంది. దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రాణత్యాగం చేశారు. ఎమర్జెన్సీ సమయంలో వేలాదిమంది పార్టీ కార్యకర్తలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జైలు కెళ్ళారు. (ఎల్.కె.అద్వానీ) యాత్ర సందర్భంగా, డాక్టర్ మురళీ మనోహర్ జోషి తిరంగా యాత్ర, భారతీయ సంస్కృతి, జాతీయ గౌరవాల పరిరక్షణకు జరిగిన పోరాటంలో అనేకమంది ప్రాణత్యాగం చేశారు. అలాగే వాజపేయి ప్రభుత్వం నిర్వహించిన పోఖ్రాన్ అణు పరీక్ష దేశ రక్షణ పాటవాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

ఎన్డీఏ ప్రభుత్వం మొదలు పెట్టిన అభివృద్ధి ప్రస్థానాన్ని రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు కొనసాగించాయి. ముఖ్యంగా నరేంద్ర మోదీ నేతృత్వంలో గుజరాత్ అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రతీకగా నిలిచింది. ఈనాడు కూడా రాష్ట్రాల ప్రగతిని అధ్యయనం చేస్తే మొదటి ఐదు రాష్ట్రాల్లో బిజెపి పాలిత రాష్ట్రాలే ఉంటాయి.

2014లో నరేంద్ర మోదీ అధ్వర్యంలో స్పష్టమైన మెజారిటీతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత బిజెపి అభివృద్ధి, సుపరిపాలన, పేదల సంక్షేమానికి కట్టుబడిన పార్టీగా గుర్తింపు పొంది, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడంలో విజయవంతం అయింది. దేశ ప్రయోజనాల కోసం గట్టి నిర్ణయాలను తీసుకోడానికి వెనుకాడని ప్రభుత్వంగా బిజెపి ప్రభుత్వం గుర్తింపు పొందింది.

సాహసులైన మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై జరిపిన లక్షిత (సర్జికల్) దాడులు, పెద్ద నోట్ల రద్దు, యూరియాకు వేప పూత, పంటల బీమా పథకం, ముద్ర పథకం కింద 6.6 కోట్ల మందికి వ్యాపార రుణాలు, ఉజ్వల పథకం కింద లక్ష్యంగా పెట్టుకున్న 5కోట్ల మంది కంటే అదనంగా రెండు కోట్ల మందికి వంట గ్యాస్ కనెక్షన్లు, జనధన్ యోజన కింద



నిరుత్సాహపడితే దైవం కూడా వ్యతిరేకిస్తుంది. – ఆచార్య చాణక్యుడు

27.97 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు, బాబా సాహెబ్‌కు నివాళిగా ప్రారంభించిన భీం యాప్‌ను 2 కోట్ల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకోవడం, పారదర్శకమైన పన్నుల వ్యవస్థకు మార్గం సుగమం చేసే జీఎస్టీ బిల్లుకు ఆమోదం, ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత, స్కిల్ ఇండియా, చౌకగా జనరిక్ మందుల పంపిణీకి అదనపు దుకాణాల ఏర్పాటు, ఉజ్వల కింద 21.8 కోట్ల ఎల్ఈడీ బల్బుల పంపిణీ, సామాజిక భద్రతా పథకాల అమలు... నరేంద్ర మోదీ ప్రభుత్వ విజయాల్లో కొన్ని.

**ప్ర: దేశవ్యాప్తంగా విస్తరించాలని పార్టీ భావించింది. దాని ఫలితాలు ఇప్పడే కనిపిస్తున్నాయి. రానున్న సంవత్సరాలకు సంస్థాగతంగా ఏ లక్ష్యాలను నిర్దేశించుకున్నారు?**

**జ:** పార్టీని సంస్థాగతంగా విస్తరించాలన్న లక్ష్యంతో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాం. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సమర్థ నాయకత్వం, కార్యకర్తల కృషి ఫలితంగా బిజెపి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. పార్టీ బలహీనంగా ఉన్న రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలను గుర్తించి మేము ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం. మా శిక్షణా కార్యక్రమాలు మండల స్థాయి వరకు విస్తరిస్తాయి. ప్రస్తుత వేగాన్నే కొనసాగించేందుకు ప్రయతిస్తున్నాం. వివిధ రాష్ట్ర శాఖలు సంస్థాగత నిర్మాణాన్ని పోలింగ్ బూత్ స్థాయి వరకు విస్తరించి, బలోపేతం చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. బూత్ స్థాయి కార్యకర్తలతో నిత్యం సంబంధాలు కొనసాగించడానికి, వారిని క్రియాశీలం చేయడానికి ఆరు కార్యక్రమాలను అమలు చేయాల్సి ఉంటుంది.

**ప్ర: ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి నిరంతరంగా విస్తరిస్తోంది. పార్లమెంటులో రెండు స్థానాల నుంచి 282 స్థానాలకు పార్టీ ప్రస్థానాన్ని మీరు ఎలా చూస్తున్నారు?**

**జ:** 1984లో పార్టీ కేవలం రెండు సీట్లే గెలుచుకున్న సమయం చాలా కష్టకాలం. ఆ సమయంలో ఎవరి ముందైనా రెండే మార్గాలు ఉంటాయి: ఒకటి తీవ్రమైన నిరాశలో కూరుకుపోవడం, రెండు సవాలును ధైర్యంగా స్వీకరించి ముందడుగు వేయడం. పార్టీ నాయకత్వం ముందుకు సాగిపోవాలనే నిర్ణయించింది. నాయకులతో సంప్రదింపులు, సంస్థాగత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలతో పని మొదలుపెట్టాం. 1989 నాటికి ఫలితాలు రావడం మొదలు పెట్టాయి. 2004, 2009ని వదిలేస్తే మనం ముందుకే సాగుతూ పోయామని అర్థమవుతుంది. ఈనాడు దేశంలో బిజెపికి అత్యధిక సంఖ్యలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రులు ఉన్నారు. 16 రాష్ట్రాలు బిజెపి పాలనలో ఉన్నాయి. దేశ భూభాగంలో దాదాపు 60 శాతం బిజెపి పాలనలో ఉంది. ఈ ప్రయాణం నల్లేరు మీద నడకలా సాగలేదు. ఈ విజయం వెనుక ఎన్నో పోరాటాలు, సవాళ్లు ఉన్నాయి. వాటన్నిటి ఫలితమే నేటి విజయం. అదే ఆలోచనా ధోరణి, ఉత్సాహంతో ముందుకు సాగాలన్నదే మన ప్రయత్నం.

**ప్ర: పార్టీ ఇటీవల 19 విభాగాలు, అనేక ప్రకల్పాలు ఏర్పాటు చేసింది. దీనిద్వారా ఏరకమైన దిశను తీసుకోనుంది?**

**జ: సెల్స్, విభాగాలు (డిపార్ట్ మెంట్లు), ప్రకల్పాలు... వీటి ద్వారా పార్టీ కార్యక్రమాలు సమాజంలోని అన్నివర్గాలకు చేరాలన్నదే లక్ష్యం. నిర్దిష్ట అంశాలపై పార్టీ పనిచేయడానికి ఈ విభాగాలు ఉపయోగపడతాయి. కార్యాలయాల నిర్మాణం, కార్యాలయాలు, లైబ్రరీల ఆధునికీకరణ వంటి విషయాల్లో పనులు మొదలయ్యాయి. బేటీ బచావో-బేటీ పడావో, నమామి గంగే, స్వచ్ఛ అభియాన్ వంటి అంశాలపై పనులు చురుగ్గా ముందుకు సాగుతున్నాయి. అనేక కొత్త మందితో పార్టీ సంబంధాలు నెరపుకోడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగ పడుతున్నాయి. పార్టీ కూడా కొత్త రంగాల్లోకి అడుగుపెడుతోంది.**

**ప్ర: పండిట్ దీనదయాళ్ జీ శత జయంతిని పార్టీ ఎలా నిర్వహించనుంది?**

**జ:** దీనదయాళ్ జీ శతజయంతి ఉత్సవాల నిర్వహణకు జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు నిర్వాహక కమిటీలు ఏర్పాటయ్యాయి. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రంతో కలిసి సొంత కార్యక్రమాలు రూపొందించుకుంటున్నాయి. సంస్థాగతంగా కూడా వివిధ స్థాయిల్లో కార్యక్రమాల లక్ష్యం నిర్దిష్టంగా ఉంది. దీనదయాళ్ జీ వ్యక్తిత్వం, ఆలోచనలు, జీవితంపై చర్చ, సమాజ కల్యాణం కోసం, ముఖ్యంగా అంత్యోదయ (అట్టడుగు పేదను కూడా విముక్తం చేయడం) కోసం ప్రతి కార్యకర్తా వ్యక్తిగతంగా దీక్ష బూనడం, కార్యకర్తల సంఘటన, అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు ఈ కార్యక్రమాల్లో అంతర్భాగంగా ఉంటాయి.

ఈ సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాం. అది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ కార్య విస్తార యోజన (జాతీయ కార్య విస్తరణ కార్యక్రమం). దీనికింద శతజయంతి విస్తారకులు ఆరు నెలలు మొదలుకుని ఏడాది వరకు పూర్తికాలాన్ని దీనికే కేటాయిస్తారు. వీరితో పాటు పెద్ద సంఖ్యలో కింది స్థాయి విస్తారకులు (దాదాపు లక్ష మంది) 15 రోజుల పాటు ఈ పనుల్లో పాల్గొంటారు. ఏప్రిల్ 6 నుంచి జూలై 6 వరకు ప్రతి రాష్ట్రంలో భారీ జన సంపర్క కార్యక్రమం జరుగుతుంది. కేంద్రం, (బిజెపి పాలిత) రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు దీన్‌దయాళ్ జీ బొమ్మ, ఒక స్టిక్కర్, ఆయన జీవిత విశేషాలతో కూడిన ఒక ఫోల్డర్ ప్రతి ఇంటికి అందేటట్లు చూడాలి. మిగతా కార్యక్రమాలు ఆయా రాష్ట్రాల పార్టీ శాఖల నిర్ణయాన్ని బట్టి జరుగుతాయి.

**ప్ర: ఏప్రిల్ 6 బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు మీరిచ్చే సందేశం ఏమిటి?**

**జ:** ఈ ఏప్రిల్ 6న పార్టీ 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ కాలంలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళ్ళే స్ఫూర్తి, సంకల్పం ఎన్నడూ మనలను వీడలేదు. కార్యకర్తల నిస్వార్థ సేవ, శ్రమ, నిబద్ధత, త్యాగాలపై ఈ పార్టీ నిర్మితమైంది. కేరళలోని ఒక్క కన్నూరు జిల్లాలోనే ఎంతోమంది పార్టీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం, సమాజం కోసం అకుంఠిత దీక్షతో పనిచేస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రతిన బూనాలి. మనకు దేశం మొదటిది, పార్టీ ఆ తరువాత, ఆ తరువాతే వ్యక్తిగతం. ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయలే మన స్ఫూర్తి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ (అందరితో కలిసి, అందరి అభివృద్ధి) మన లక్ష్యం. ఏక భారత్, శ్రేష్ఠ భారత్ కోసం మన శ్రమిస్తున్నాం. భారత్ గౌరవ ప్రతిష్ఠలను పెంచడానికే మనం పనిచేస్తాం. ఉజ్జ్వల భారత మాతే మన అభీష్టం. జై భారత మాత! ■




# ఇండియా కాదు.. 'భారత్' విశ్వగురువు

**కృష్ణ సాగర్ రావు**
బిజెపి అధికార ప్రతినిధి



గొప్ప చరిత్ర కలిగిన భారతదేశానికి వలస పాలకులు పెట్టిన పేరు ఇండియా. సుసంపన్నమైన, ఖండాంతర ఖ్యాతినార్జించిన భరత ఖండం అనే ప్రాథమిక గుర్తింపును నాశనం చేసేందుకు తెల్ల పాలకులు పన్నిన కుట్రకు ప్రతిరూపమే ఇండియా. పొరుగు దేశాలను ఆక్రమించి, అణిచివేసి తద్వారా ప్రయోజనం పొందాలనే కుటిల ఆలోచనలతో ఉన్నవారు ఆ దేశాలను విచ్ఛిన్నం చేయడంలో నేర్పరులని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అలాంటి వారి నుంచి జాతినిర్మాణాన్ని ఆశించడం అత్యాశే అవుతుంది.

ఎన్నో ప్రత్యేక రాజ్యాలుగా వేర్వేరుగా ఉన్నప్పటికీ బ్రిటీష్ వారి వేర్పాటువాద చర్యలను భారతదేశం తట్టుకొని నిలబడగలిగిందంటే దానికి కారణంగా పటిష్టమైన సాంస్కృతిక బంధమే. భారతావని చరిత్ర, మతం, సంస్కృతిని అణిచివేసేందుకు బ్రిటీష్ పాలకులు చేసిన ప్రయత్నాలన్నీ దారుణంగా విఫలమయ్యాయి. కుటిల పన్నాగాలన్నీ పనికిరాకుండా పోవడంతో బ్రిటీష్ వారు భారతదేశాన్ని విడిచివెళ్లే సమయంలో ఈ భూభాగాన్ని భౌగోళికంగా రెండు ముక్కలుగా చేసి వెళ్లారు. అధికారం కోసం దేశాన్ని విచ్ఛినం చేసేందుకు కూడా వెనుకాడని కొందరు స్వదేశీ అవకాశవాద రాజకీయ నాయకులు లేకపోయినట్లైతే దేశ విభజన విషయంలోనూ బ్రిటీష్ వారి పప్పులుడికేవి కావు. ఎన్ని ప్రయత్నాలు జరిగినా అఖండ భారతావని స్ఫూర్తి అజేయంగానే నిలిచింది. స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడిచినా ఆ సాంస్కృతిక ఐక్యత చెక్కుచెదరకుండా పటిష్టంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్లకే భారతదేశం చిన్నాభిన్నమవుతుందని భావించిన తెల్లపాలకుల అంచనాలన్నీ తలకిందు లయ్యాయి.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సారథ్యంలోని రాజ్యాంగ ముసాయిదా కమిటీ మన దేశం పేరు భారత్‌గా మార్చాలనే దానిపై కూలంకషంగా చర్చించింది. రాజ్యాంగాన్ని ఆమోదింపజేసుకునే సందర్భంలో మన దేశం పేరును ఇండియా కాకుండా భారత్‌గా మార్చేందుకు రాజ్యాంగ నిర్మాతలంతా అంగీకరించారు. రాజ్యాంగంలోని మొదటి అధికరణం, మొదటి భాగంలో పేర్కొన్న ఇండియా, అంటే భారత్ అన్న మాటలు వారి భావాన్ని, స్ఫూర్తిని తెలియజెప్పేవే. ఇండియాను ఇక నుంచి భారత్‌గా సంబోధించాలన్నది ఆ మాటలకర్థం. ఈ విషయంలో ఎటువంటి సంధిగ్ధత లేదు. దేశం పేరును భారత్‌గా మార్చాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు కాబట్టి అప్పటి వారు వాడుతున్న పేరును ప్రస్తావించారు.

రాజ్యాంగంలో భారత్ అని పొందుపరిచినా, జవహర్‌లాల్ నెహ్రూ, ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు వలస పాలకులు పెట్టిన ఇండియా అన్న పేరును దశాబ్దాలపాటు కొనసాగించడం సిగ్గుచేటు. దాదాపు 60 ఏళ్ల ఏలుబడిలో రాజ్యాంగంలోని మొదటి వ్యాక్యమే ఉల్లంఘనకు గురికావడం నిజంగా గర్హనీయం. భారత్ అనే పేరు శతాబ్దాల చరిత్ర, సంస్కృతి, గొప్పదనంతో అనుసంధానమై ఉంది. ఆ ఆధిపత్యం ఆయుధాలు, పోరాటాలతో సాధించి నది కాదు అది విజ్ఞానం, సంస్కృతితో ముడిపడినది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే భారత్ అనే పేరును తిరిగి పిలిచుకుంటే దేశవాసుల ఆలోచనాధోరణిలో గణనీయమైన మార్పు వచ్చి ఉండేది. లక్ష్యాలు, ఆలోచనలు, వాటి సాధనకు చేపట్టే ప్రయత్నాలు కచ్చితంగా భిన్నంగా ఉండేవి. సామాజిక రుగ్మతలు, గందరగోళం, అవినీతి, జాతీయ విలువల క్షీణతకు అడ్డుకట్ట పడి ఉండేది. మతమార్పిళ్లు, జాతీయవాద పతనం, సూడో మేధస్సు వంటివి ఈ దేశ జనాభాపై ప్రభావం చూపి ఉండేవి కావు. గుర్తింపు కోల్పోవడం, పాశ్చాత్య సంస్కృతి అనుకరణ, కుటుంబ వ్యవస్థలో విభేదాలు, విలువల్లేని విద్యా ప్రమాణాలు, నైతిక, సామాజిక విలువల పతనం జరిగి ఉండేది కావు. భారత్ అన్న వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఉంటే ఈ జాతి మరింత గౌరవంగా పునర్నిర్మితమై ఉండేది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జాతి నిర్మాణంపై దృష్టి సారించకుండా నాటి రాజకీయ నాయకత్వం తమ వారసులకు అధికార పగ్గాలు ఎలా అప్పగించాలనే దానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. శిఖరస్థాయి నుంచి అడుగులు వేసేందుకున్న అవకాశాన్ని ఈ దేశానికి లేకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఈ దేశం "అభివృద్ధి చెందని దేశం" అని స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి చెప్తూ దేశాన్ని అట్టడుగు స్థాయికి చేర్చింది. గొప్ప నాగరికతకు వారసులమని సగర్వంగా ఈ దేశవాసులు చెప్పుకోకుండా కాంగ్రెస్ తెరలు కట్టింది. సంకుచిత రాజకీయ అవసరాల కోసం ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ దేశ చరిత్రను మెలితిప్పిన ఘనత కాంగ్రెస్‌ది. భరతజాతిని కాంగ్రెస్ మతం, కులాలు, ఉపకులాలు పేరిట మరింత విభజించింది. రాజ్యాంగ రూపకల్పన కమిటీ, దాని అధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు, కృషిని పక్కన పెట్టి 1977లో 42వ సవరణ ద్వారా ఏకపక్షంగా లౌకిక గణతంత్ర దేశంగా మార్చేసింది.

ఇండియా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ. కాని భారత్ ఆర్థిక, మేధో సుసంపన్న శక్తి. అద్భుత సంపదతో అలరారిన ప్రదేశం కాబట్టే దీనిపై శతాబ్దాలుగా అనేక దాడులు జరిగాయి. భారత్ అజేయ శక్తని చెప్పడానికి ఇంతకు మించిన ఉదాహరణ ఇంకేం కావాలి. స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లవుతున్నా నాటి వలస పాలకులు పెట్టిన పేరుతోనే ఇంకా మనల్ని మనం పిలుచుకోవడం సమర్థనీయం కాదు. భారత్ అని ఇక పిలుచుకుందామని మన రాజ్యాంగంలో రాసిన మొదటి మాటనే ఉల్లంఘించి, రెండు పేర్లంటూ జనాలను గందరగోళానికి గురి చేయడం దేశద్రోహం కిందకు రాదా? ఎంతో మంది దైవాంశసంభూతులకు భారతదేశం కర్మభూమి. ఇతరులంతా గుహల్లో ఆదిమ మానవులుగా అనాగరికంగా బతుకుతున్న సమయంలోనే వేదాలు, ఉపనిషత్తులు అక్షరబద్ధమైన పవిత్రనేల ఇది. ఈ అద్భుత వారసత్వానికి నిజమైన వారసులుగా దాన్ని అందిపుచ్చుకోనీయకపోవడం నేరం కాదా?

వలసపాలకులు పెట్టిన ఇండియా అన్న పేరుతో, దాన్ని అలాగే కొనసాగించడం ద్వారా మనం ఎంత నష్టపోయామో, ఎంత నష్ట పోతున్నామో తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికే రెండు తరాలు కోల్పోయిన మన చారిత్రక గొప్పదనాన్ని మన భవిష్యత్ తరాలకు కూడా చెందకుండా చూడటం సబబు కాదు. ఒకప్పుడు భారత్ ఆర్జించిన ఖండాంతర ఖ్యాతిని తిరిగి పొందాలంటే భారత్ అన్న పేరు మాత్రమే ఈ దేశ వాసుల్లో స్ఫూర్తిని నింపి, ముందుకు నడిపిస్తుందనడంలో సందేహం లేదు. భారత్ కీర్తిపతాకం మళ్లీ ఎగరవేసే ప్రయత్నం చేద్దాం, భారత్‌ను విశ్వగురువుగా నిలుపుదాం. ■



కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. - షేక్స్పియర్